305442 16.1.79 D



హైదరాబాదు ఎడిషన్
ఉదయం
హైదరాబాదు
మంగళవారం
16-1-1979

THE ANDHRA PATRIKA
Regd. No. H/HD 231
Licenced to Post
Without Prepayment

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

HYDERABAD EDITION
సంపుటం : 62
సంచిక: 281
పుటలు : 6
వెల: 30 పైసలు



చరణ్-రామ్ వాగ్యుద్ధం

న్యూఢిల్లీ, జనవరి 15:

జనతాపార్టీ జాతీయ కార్యనిర్వాహక వర్గం పార్టీ సాంఘిక ఆర్థిక కార్యక్రమం అమలుపై సోమవారం జరిగింది. మంగళవారం తిరిగి చర్చ కొనసాగుతుంది.

శ్రీయుతులు జగ్‌జీవన్‌రామ్, రాజనారాయణ్, చరణ్‌సింగ్, సి. బి. గుప్తా పార్టీ వ్యవహారాలపై ఇటీవల చేసిన ప్రకటనల గురించి చర్చ జరగాలని పలువురు సభ్యులు కోరారు కాని సమావేశం చర్చనీయాంశాల్లో ఇది లేదని అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ మధ్యలో తుంచి వేశారు. సభ్యులు ముందుగా తమకు వ్రాస్తేనే ఇలాంటి చర్చకు అవకాశం ఉన్నదని, అదైనా వచ్చే సమావేశంలోనే అందుకు వీలు ఉన్నదని ఆయన అన్నారు.

క్రమశిక్షణా రాహిత్యం గురించి ఫిర్యాదు చేస్తూ తాము వ్రాశామని, ఈ విషయం చర్చించాలని రవాణా శాఖ సహాయమంత్రి శ్రీచాంద్‌రామ్, పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి శ్రీ మురళీమనోహర్‌జోషి కోరారు. మరి కొంత మందికూడా తమకు ఇదే విషయంపై లేఖలు వ్రాశారని, వీటిని ఇందుకు సంబంధించిన కమిటీకి పంపుతామని శ్రీ చంద్రశేఖర్ సమాధానమిచ్చారు.

సాంఘిక, ఆర్థిక కార్యక్రమంపై శ్రీ వి. కె. మల్హోత్రా చర్చ ప్రారంభించబోయే ముందు, శ్రీ రాజనారాయణ్ ప్రథమంగా ఈ సమస్య ప్రస్తావించారు. శ్రీ జగజీవన్, శ్రీ గుప్తా చేసిన ప్రకటనలు సుహృద్భావ వాతావరణాన్ని చెడగొట్టాయని ఆయన అన్నారు.

శ్రీ చరణ్‌సింగ్ జోక్యం చేసుకుని, పార్టీ పదవి వెళ్ళాలనుకుంటున్నవారు అవని చేయకూడదని శ్రీ జగజీవన్ అని వుంటే బాగుండేదని వ్యాఖ్యానించారు.

తమ ఈ మాటలు అన్నది పత్రికల వారితో కాదని కలకత్తాలో పార్టీ నాయకుల సమావేశంలో తాము ఆ మాటలు అన్నామని శ్రీ జగ్‌జీవన్ ఈ సమయంలో స్పష్టం చేశారు. శ్రీ చరణ్‌సింగ్ ఆదివారంనాడు పత్రికా గోష్ఠిలో చేసిన కొన్ని వ్యాఖ్యలు సుహృద్భావ వాతావరణం వెలకొల్పడానికి మంచి ఉదాహరణలు కావని కూడా ఆయన జవాబు ఇచ్చారు. ఏది ఏమైనా ఈ ప్రకటనలపై చర్చ జరగడానికి తనకు ఎటి అభ్యంతరము లేదని ఆయన అన్నారు.

కేంద్ర ప్రభుత్వాన్ని కూలదోయడానికి గుజరాత్ పంథాలో ఉద్యమం నడపాలని శ్రీ రాజనారాయణ్ ప్రకటనలు చేశారని, ఇది పార్టీ క్రమశిక్షణకు పూర్తిగా విరుద్ధమైనందున చర్చ జరగాలని శ్రీ కృష్ణకాంత్ కోరారు.

శ్రీ చరణ్‌సింగ్, తన మిత్రులలో పార్టీ నుంచి వెళ్లిపోతే పార్టీ పటిష్ఠం అవుతుందని, దీనివల్ల పెద్ద సంక్షోభం ఏమీ ఏర్పడదని శ్రీ జగ్‌జీవన్ కలకత్తాలో అన్నటు పత్రికల్లో వార్తలు వచ్చాయి.

జాతీయ కార్యనిర్వాహకవర్గం సమావేశానికి శ్రీ చరణ్‌వర్గం హాజరు అవుతుందా అనే విషయం ముందు రోజు వరకూ తేలలేదు. సమావేశానికి హాజరయేముందు ఆయన తమ నివాసంలో సన్నిహితులతో చర్చలు జరిపారు. పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ కూడా ఆయనను కలుసుకున్నారు.

శ్రీయుతులు వీరేన్‌షా, కె. చంద్రశేఖరన్, సుబ్రహ్మణ్యం, చాంద్‌రామ్ తదితరులు అర్థిక కార్యక్రమంపై చర్చ పత్రాలు సమావేశంలో ప్రతిపాదించారు.

అధికారులు చొరవతో నిర్ణయాలు తీసుకోడానికి అనువైన వాతావరణంలేదని శ్రీ వీరేన్ షా ఫిర్యాదు చేశారు. పాలనా యంత్రాంగంలో ఆవినీతిని అదుపు చేయాలని శ్రీ చంద్రశేఖరన్ సూచించారు. బహుళ జాతీయ సంస్థలు, భారత సంస్థల కార్యకలాపాలపై అదుపు విధించాలని శ్రీ మల్హోత్రా కోరారు.

పరిశ్రమల మంత్రి శ్రీ ఫెర్నాండెజ్ అనుసరిస్తున్న విధానాలను శ్రీ మల్హోత్రా తీవ్రంగా విమర్శించారు. నిరుద్యోగం పెరిగిపోతున్నదని బహుళ జాతీయ సంస్థలు మరింతగా నిలదొక్కుకుంటున్నాయని ఆయన అన్నారు.

చర్చా పత్రాలు పరిశీలించడానికి సమయం అవసరమని పలువురు సభ్యులు కోరినందున సమావేశం వాయిదా పడింది.

ఆశ-నిరాశ

ప్రధాని శ్రీ మురార్జీ, మాజీ హోం మంత్రి శ్రీ చరన్‌సింగ్ మధ్య రాజీ కుదిరే సూచనలు కొద్దిగా గోచరిస్తున్నాయి. అయితే సోమవారంనాడు జరిగిన పార్టీ కార్యనిర్వాహక వర్గం సమావేశం సాగిన తీరుబట్టి ఇవి పైపై ఆశలు మాత్రమే అనుకోవాల్సివస్తుంది.

కార్యనిర్వాహకవర్గం సమావేశం సందర్భంగా తిరిగి రాజీ ప్రయత్నాలు జరిగాయి. శ్రీ చంద్రశేఖర్ శ్రీ చరన్ నివాసానికి వెళ్ళి ఆయనను కలుసుకున్నారు. సహచరులతో చర్చల అనంతరం శ్రీ చరన్ సమావేశానికి హాజరైనారు. మధ్యవర్తులు కొందరిలో ఆశలు కూడా మొలకెత్తాయి. అయితే

(౧౪ పేజీ చూడుడు)

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నిర్మించిన అమెరికన్ అధ్యయన, పరిశోధన కేంద్ర భవనానికి గవర్నర్ అబ్రహాం ప్రారంభోత్సవం చేశారు. చిత్రంలో అమెరికన్ రాయబారి గోహిన్, అమెరికన్ అంతర్జాతీయ కమ్యూనికేషన్ ఏజన్సీ డైరెక్టర్ జాన్-ఇ-రీసీహార్ట్ వున్నారు.

శ్రీమతి గాంధీ బహిష్కరణవల్ల లోక్‌సభలో సీటు ఖాళీ అయినట్టే: షక్‌ధర్ వివరణ

న్యూఢిల్లీ, జనవరి 15:

శ్రీమతి ఇందిరాగాంధి బహిష్కరణ గురించి లోక్‌సభ కార్యాలయం ప్రకటించడం సక్రమమా? కాదా? అన్న విషయమై నిర్ణయించే అధికారి తాము కామని ప్రధాన ఎన్నికల కమిషనర్ శ్రీ శక్‌ధర్ స్పష్టం చేశారు.

శ్రీమతి గాంధీని బహిష్కరించడంపై కమిషన్ వివరిస్తున్న సందర్భంలో శ్రీ సీ ఫెన్ చేసిన వాదన పురస్కరించుకొని శ్రీ శక్‌ధర్ ఆవిధంగా అన్నారు.

లోక్‌సభ సభాపతి అధికారికి లోబడి ఆ ప్రకటన విడుదల చేయబడిందని చెప్పారు. సభనుంచి వెళ్ళగొట్టు తూ తీర్మానం ఆమోదించినంత మాత్రాన ఆ సభ్యుని సీటు ఖాళీఅయినట్టు అర్థం కాదని శ్రీ సీ ఫెన్ వాదించారు. ఎన్నికల సంఘానికి అందినది సభ నిర్ణయం మాత్రమేనని వివరించారు. బహిష్కరించడం అంటే సభ్యునం ఖాళీఅయినట్టేనని, వేరే అర్థం ఏదీలేదని చెప్పారు.

అలాఅర్థం రాదని శ్రీ సీ ఫెన్ అన్నారు. సభాపతి చెప్పినదానికి తాము బద్ధులమని శ్రీ శక్‌ధర్ సూచించారు.

శ్రీమతి ఇందిరా గాంధిని లోక్‌సభనుండి వెళ్ళగొట్టడంవలన ఉత్పన్నమయ్యే సమస్యలపై బహిరంగ వివరణ జరిపేందుకు ఎలెక్షన్ కమిషన్‌కుగల అధికారాన్ని జనతా పార్టీ ఆక్షేపించింది.

కమిషన్ విచారణ ప్రారంభించినవెంటనే జనతా పార్టీ న్యాయవాది శ్రీ పి. ఎన్. భేరీ మూడు ప్రాథమిక ఆక్షేపణలూ లేవదీస్తూ, "1978 డిశంబరు 19 వ తేదీలో పంపబడిన గెజెట్ నోటిఫికేషన్‌లో శ్రీమతి గాంధిని లోక్‌సభ నుండి వెళ్లగొట్టినట్లు ప్రకటింపబడింది. ఆ ప్రకటన సభా కార్యక్రమాల్లో భాగమవుతుంది. అయినా దాన్ని నిటి ఎంబాక్ నకుండా బహిరంగ వివరణ జరుపడంలో కమిషన్ సభా ధిక్కారం చేసినట్టవుతుంది" అన్నారు.

ఏమైనప్పటికీ విచారణ జరిపే అధికారం కమిషన్‌కులేదని మొదటి ఆక్షేపణను తెలియజేస్తూ, విచారణ జరుపుతున్న ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ ఎస్. ఎల్. షక్‌ధర్ "పార్లమెంటు ఆచారము, పద్ధతులు"పై వ్రాసిన పుస్తకం నుండి, శ్రీ కౌల్ వ్రాసిన "బహిష్కరణ అంటే సీటు ఖాళీ" అనే పుస్తకం నుండి కొన్ని విషయాలను తమ వాదానికి మద్దతుగా ఉదహరించారు.

లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ సీ ఫెన్ శ్రీమతి ఇందిరా గాంధి తరపున ఈ సమస్యను లేవదీయడానికి ఆస్కారము వుందనడాన్ని కూడా శ్రీ భేరి ఆక్షేపించారు.

విచారణ ప్రారంభమైన వెంటనే శ్రీ షక్‌ధర్ ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని 149వ సెక్షన్ నుండి— లోక్‌సభలో ఖాళీ చేయించిన సీటును భర్తీ చేయడానికి పార్లమెంటరీ నియోజక వర్గాన్ని కోరుతూ, ఏ పరిస్థితులలోనైతే కమిషన్ నోటిఫికేషన్ జారీ చేయవచ్చో తెలియజేసే పేరాలను చదివి వినిపించారు. చిక్కమగళూరు నియోజకవర్గం సీటు ఖాళీ అయిన విషయాన్ని తెలియజేసే లోక్‌సభ సెక్రటేరియేట్ నోటిఫికేషన్ కమిషన్‌కు అందినదనిఆయనఅన్నారు.

ఈ నోటిఫికేషన్‌కు శ్రీ సీ ఫెన్ ఆక్షేపణలు లేవదీశారని, హరిద్వార్‌లాల్ కేసులో పంజాబ్— హర్యానా హైకోర్టు యిచ్చిన తీర్పుకు కమిషన్ కట్టుబడి వుండవలసి వుంటుందని, లోక్‌సభలో ఖాళీపడిన సీటును భర్తీ చేసేందుకు కమిషన్ పూనుకోజాలదని ఆయన తెలియజేశారని శ్రీ షక్‌ధర్ చెప్పారు.

శ్రీ హరిద్వారీలాల్ సు వెళ్లగొడుతూ 1975 లో హర్యానా అసెంబ్లీ చేసిన తీర్మానమంచట విరుద్ధము, రాజ్యాంగ విరుద్ధమూనని హైకోర్టు యిచ్చిన తీర్పును ఉదహరిస్తూ, ఖాళీని భర్తీచేయడానికి పూనుకోవద్దని కోరు కమిషన్‌ను ఆదేశించిందని ప్రధాన ఎన్నికల అధికారి అన్నారు.

మధ్యప్రదేశ్ అసెంబ్లీనుండి తమ బహిష్కరణను గురించి శ్రీ సుదేష్ సేఠ్ కూడా యిలాంటి వాదాలనే లేవదీశారని, ఈ లేవదీయబడిన ఆక్షేపణలు సరియైనవేనని అంగీకరించడమూ లేక తిరస్కరించడమూ లనేదే కమిషన్ ముందు వున్న సమస్య అని శ్రీ షక్‌ధర్ అన్నారు. తక్కిన యితర సమస్యలన్నీ కమిషన్ అధికార పరిధిలోకి రావన్నారు.

కమిషన్ బహిరంగముగా ఆక్షేపణలు వినడమేగాకుండా యీ విషయంలో ఆసక్తి వున్న అందరూ తమ తమ అభిప్రాయాలను తెలియజేయవచ్చునని కమిషన్ ఆహ్వానించింది. ఇందులో తన ముందు వుంచేందుకు అవకాశాలు కూడా కల్పించాలని, సరియైన నిర్ణయానికి కమిషన్ వచ్చేందుకు లాభ తోడ్పడుతుందని ఆయన అన్నారు.

తరువాత శ్రీ షక్‌ధర్ శ్రీ సీ ఫెన్‌ను తన అభిప్రాయాలేమిటో తెలియజేయవలసిందిగా కోరారు. అప్పుడు శ్రీమతిగాంధి ఎన్నికను కవాల్ చేస్తూ కర్నాటక హైకోర్టు లో పిటిషన్ వేసినవారి తరపు న్యాయవాది ఈ విచారణకుగల అవకాశము ఏపాటిదో తెలుసుకోదలచామన్నారు. ఈ విషయం ఈచరకే తాము వివరించామని శ్రీ షక్‌ధర్ తెలిపారు.

అప్పుడు శ్రీ భేరి లేవి విచారణకు ప్రాథమిక ఆక్షేపణలు లేవదీశారు.

ఎన్నికలకు సంబంధించిన విషయాలు సభా కార్యక్రమాలకు పూర్తిగా భిన్నమైనటివని, డిశంబరు 19 వ తేదీలో వెలువడిన గెజెట్ ప్రకటన సభా కార్యక్రమాల్లో భాగమని, ఆ కార్యక్రమాలపై కమిషన్ తీర్పు యివ్వడానికి పూనుకోజాలదని, ఆ సమస్యలను తిరుగతోడజాలదని అన్నారు. విచారణ బాగోగులు ఏమైనప్పటికీ, విచారణ జరుపడం కమిషనే గాకుండా శ్రీ సీ ఫెన్ సభాధిక్కారం చేసినట్లే అవుతుందని శ్రీ భేరి అన్నారు.

బొగ్గు కొరతవల్ల 74 రైళ్ళు రద్దు

హైదరాబాద్, జనవరి 15:

బొగ్గు కొరత కారణంగా క్రింది పాసింజర్ రైళ్ళను ఆ యా తేదీలనుండి తిరిగి ప్రకటించే వరకూ రద్దు చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది.

బ్రాడ్‌గేజి :

15 వ తేదీనుండి—

75—76 జాజీపేట—వాల్తేర్ పాసింజర్స్. 331—322 సికిందరాబాద్—విజయవాడ ప్యాసింజర్స్. 349—350 సికిందరాబాద్— పార్లి వైజనాథ్ ప్యాసింజర్స్. 395—396 కాజీపేట—వార్ధా ప్యాసింజర్స్.

16 వ తేదీనుండి—

413—414 రేపల్లె—గుంటూరుప్యాసింజర్స్. 419—420 విజయవాడ—రేపల్లె ప్యాసింజర్స్. (విజయవాడ—రాజమండ్రి మధ్య) 415 రేపల్లె—తెనాలి ప్యాసింజర్. 416 గుంటూరు—తెనాలి ప్యాసింజర్. 425—426 విజయవాడ—వాల్తేర్ ప్యాసింజర్స్. 427—428 సామర్లకోట—కాకినాడప్యాసింజర్స్. 457 భీమవరం—నిడదవోలు ప్యాసింజర్. 459—460—461 భీమవరం—నిడదవోలు ప్యాసింజర్స్. 462—463 నిడదవోలు— తణుకుప్యాసింజర్స్. 466—468 నిడదవోలు—భీమవరం ప్యాసింజర్స్. 474—475 నరసాపూర్—గుడివాడ ప్యాసింజర్స్.

17 వ తేదీనుండి—

318 మిరాజ్—సతారా ప్యాసింజర్.

279 కొల్హాపూర్—మిరాజ్ ప్యాసింజర్.

18 వ తేదీనుండి—

91—92మద్రాసు—రాయచూర్ ప్యాసింజర్స్. (రేణిగుంట—రాయచూర్ మధ్య)

272 మిరాజ—కొల్హాపూర్ ప్యాసింజర్.

317 సతారా—మిరాజ్ ప్యాసింజర్.

446—447 గూడూరు—రేణిగుంట ప్యాసింజర్స్. 449—450—451—452 తిరుపతి లోకల్— రేణిగుంట ప్యాసింజర్స్.

మీటర్ గేజ్ :

16 వ తేదీనుండి—

563—564 కాచిగూడ—మన్మాడ్ ప్యాసింజర్స్. 568—569 కర్నూల్‌టౌన్—ద్రోణాచలం ప్యాసింజర్స్. 571—572 సికిందరాబాద్—మహబూబ్‌నగర్ ప్యాసింజర్స్. 579—576 నిజామాబాద్ — బోధన్ పాసింజర్స్—559—560 పూర్ణా—అదిలాబాద్ ప్యాసింజర్స్. 583—584పూర్ణా—ఆకోలాప్యాసింజర్స్. 589—590పర్భాని—పార్లి వైజనాథ్ ప్యాసింజర్స్.

17 వ తేదీనుండి—

హెచ్.డి. 11—హెచ్.డి. 12—హుబ్లీ—ధార్వార్ లోకల్స్. 231—232 షోలాపూర్—హుబ్లీ ప్యాసింజర్స్. (గడగ్—షోలాపూర్ మధ్య) 235—236 హుబ్లీ—మిరాజ్ ప్యాసింజర్స్. 245—246 సోలాపూర్—బీజాపూర్ ప్యాసింజర్స్. 296—299 వాస్కో—లోండా ప్యాసింజర్స్.

18 వ తేదీనుండి—

225—226 గుంటూరు—బాపట్ల అమరావతి ఎక్స్‌ప్రెస్. (గుంతకల్—బాపట్ల మధ్య) 227—228 గుంటూరు—గడగ్ ప్యాసింజర్స్. (ద్రోణాచలం—గడగ్ మధ్య) 158—872 నెల్లూరు—తిరుపతి లోకల్ ప్యాసింజర్స్. (కాట్పాడి—తిరుపతి మధ్య) 1057—1058 హిందూపూర్—ధర్మవరం ప్యాసింజర్స్. (హిందూపూర్—ధర్మవరం మధ్య) 1147—1155 తిరుపతిలోకల్—కాట్పాడి ప్యాసింజర్స్.

రాష్ట్ర బడ్జెట్ ప్రతిపాదనలు: మంత్రివర్గామోదం

హైదరాబాదు, జనవరి 15:

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి డా. మర్రి చెన్నారెడ్డి అధ్యక్షతను సమావేశమై 79—80 రాష్ట్ర బడ్జెట్ ప్రతిపాదనలను రూపొందించి ఆమోదించింది.

పంచాయితీ సమితుల ఎన్నికల్లో పార్టీ టిక్కెట్లు ఇవ్వాలా లేదా అనే విషయాన్ని, ఇతర వ్యవహారాలను పరిశీలించడానికి మంత్రుల ఉపసంఘం నియమించబడినది. ఇందులో మంత్రులు శ్రీ బాగారెడ్డి, శ్రీ సుధాకరరావు, శ్రీ అమరనాథరెడ్డి, శ్రీ వీరప్ప, శ్రీశేషావతారం ఉన్నారు. ఏప్రిల్ 18న పంచాయతీల, మున్సిపాలిటీల ఎన్నికలను జరపాలని మంత్రిమండలి నిర్ణయించింది.

దేశంలో నెలకొనిఉన్న స్థితి తాత్కాలికం: చెన్నారెడ్డి

హైదరాబాదు, జనవరి 15:

భారతదేశంలో ప్రస్తుత పరిస్థితి ఒక తాత్కాలిక దశ మాత్రమేనని, ప్రజాస్వామ్య వ్యవస్థ సుస్థిరం కాగలదని ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి భారతదేశంలో అమెరికా రాయబారి డాక్టర్ రాబర్ యస్. గోహిన్‌తో చెప్పారు.

షష్టిపూర్తి సందర్భంగా తమను అభినందించడానికి ఏర్పాటైన క్రైస్తవుల సమావేశంలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి ఈ విషయం తెలిపారు. రాష్ట్రంలో క్రైస్తవుల సమస్యలు పరిశీలించగలమని, అల్పసంఖ్యాక వర్గాలను తృప్తిపరచడానికి తమ ప్రభుత్వం కృషి చేయగలదని ఆయన హామీ యిచ్చారు.

కోస్తా ఆంధ్ర ప్రజాలిక, అభివృద్ధి సంఘం అధ్యక్షుడు శ్రీ వేదాంతరావు ప్రసంగిస్తూ, హరిజనులు, వెనుకబడిన తరగతులకు ఉన్న రాయితీలు క్రైస్తవులకు కూడా వర్తింపచేయాలని కోరారు. పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ నీలం చార్లెస్ కూడా ప్రసంగించారు.

సభకు అధ్యక్షత వహించిన ఆర్చ్‌బిషప్ శ్రీ ఎస్. అరులప్ప అల్పసంఖ్యాక వర్గాల పట్ల ఉదారంగా వ్యవహరించాలని కోరారు.

గోహిన్ సమావేశం

శ్రీ గోహిన్, దక్షిణభారతదేశం కాన్సుల్ జనరల్ శ్రీ కాస్కెల్ సోమవారం ఉదయం ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి ని తాత్కాలికాలోని ఆయన నివాసంలో కలుసుకున్నారు. సాయంత్రం వారు గవర్నర్ శ్రీ అబ్రహాంను, చీఫ్ సెక్రటరీ శ్రీ ఐ. జె. నాయుడును కలుసుకున్నారు.

ముఖ్యమంత్రిపై అసంతృప్తివర్గం ఆరోపణలు

హైదరాబాదు, జనవరి 15:

ఆంధ్రప్రదేశ్ ఇందిరాకాంగ్రెస్‌లోని అసంతృప్తి వర్గం నాయకులు రామ్ లవ్‌లోనే ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డిపై ఆరోపణల పత్రాన్ని పార్టీ అధిష్ఠాన వర్గానికి సమర్పించగలమని, ఆరోపణల దర్యాప్తుకు డిమాండ్ చేయగలమనీ వెల్లడించారు.

ఈ ఆరోపణల విషయంలో అధిష్ఠాన వర్గం ఏమీ చేయకపోతే తామేమి చేయదలచిందీ అప్పుడు వెల్లడించగలమని ఒక పత్రికా గోష్ఠిలో తెలియజేశారు.

డా. చెన్నారెడ్డి తో మీరు అసంతృప్తి చెందితే అయనను ఎందుకు తొలగించరని ప్రశ్నించగా 'వేచి చూడండి' అని వారు సమాధానమిచ్చారు.

అసంతృప్తివర్గం నాయకులు శ్రీయుతులు రాజమల్లు (సి. సి. సి. ఉపాధ్యక్షుడు) సి. జగన్నాథరావు, ఎస్. ఆర్. వెంకటేశం, కె. కేశవరావు (కార్యదర్శులు) పార్టీ కార్యక్రమాలు అమలు జరుపబడటం లేదనీ, సరిపోలనతోనూ, రాజకీయంగానూ కూడా అవినీతి పెరిగిపోయిందనీ ఆరోపించారు.

పార్టీ పేరిట, లేక వ్యక్తుల పేరిట భారీ మొత్తాలు వసూలు చేయబడుతున్నట్లు వార్తలందాయనీ, గతంలో ఎన్నడూ చూచి ఎరుగనంతటి వైభవంగా జరుగుతున్న ప్రస్తుత షష్టిపూర్తి ఉత్సవాలు ఇందిరాకాంగ్రెస్‌వాదుల సొమ్ముతో సిద్ధం తాలకు విరుద్ధమైన స్వాతంత్ర్య రాజకీయాలను సూచిస్తున్నాయనీ వారు అన్నారు.

తమ ప్రభుత్వం పార్టీ ప్రభుత్వం కాదనీ ప్రజల ప్రభుత్వమనీ, ఇటీవలి ఉప ఎన్నికల్లో విజయానికి తానే కారణమనీ డా. చెన్నారెడ్డి అన్నట్లు తెలియవచ్చిందనీ, ఆయన అలా అని వుంటే పార్టీ రాజకీయాల్లో అది కొత్త ప్రమాదాన్ని తెచ్చిపెట్టగలదనీ వారు అన్నారు.

శ్రీమతి గాంధీగోనూ, ఆమె కార్యక్రమాల్లోనూ ప్రజలకు గల అచంచల విశ్వాసం వల్లనే ఇందిరా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని వారు అన్నారు.

డా. చెన్నారెడ్డి ప్రభుత్వం అభ్యుదయ వ్యతిరేక భూస్వామ్య శక్తులకు ప్రాతినిధ్యం వహిస్తున్నదని వారు ఆరోపించారు.

రాజమల్లు ఆరోపణ

ఈనెల 13 వ తేదీన జరిగిన డా. చెన్నారెడ్డి షష్టిపూర్తి ఉత్సవానికి రు. 20 లక్షలకుపైగా ఖర్చు చేయబడిందని శ్రీ రాజమల్లు ఆరోపించారు. 'ఈ ఉత్సవాలు పాత కాలపు రాచరిక వైభవాన్ని గుర్తు తెచ్చేవిగా వున్నాయనీ, ఉత్సవం నిమిత్తం లాల్ బహదూర్ స్టేడియంలో నిర్మించిన వేదిక మయసభను తలపించేస్తున్నదనీ ఆయనఅన్నారు. ఇది ఏక వ్యక్తి పొగడ్త కొత్త తరహా వ్యక్తి పూజగా కనిపిస్తున్న దన్నారు.

విషాహారం తినిన వెయ్యిమంది కడగండ్లు

విజయవాడ, జనవరి 15:

ఇక్కడికి 35 కి.మీ. దూరంలో గల పెద అవుటుపల్లిలో విషాహారం స్వీకరించిన కారణంగా వెయ్యిమందికి పైగా అస్వస్థులైనారు. ఇందులో కనీసం 100 మంది పరిస్థితి ప్రమాదకరంగా వుంది.

విషాహారం భుజించిన వారిని గన్నవరం, గుంటూరు, విజయవాడలలోని హాస్పిటళ్లలో చేర్చారు. రోగులను వివిధ ప్రాంతాలకు తరలించటంతో చావులు ఏవైనా వున్నాయా అన్న విషయాన్ని పోలీసులు కచ్చితంగా చెప్పలేకపోతున్నారు.

అయితే విజయవాడ తీసుకొని రాబడుతుండగా యిద్దరు పిల్లలు రైలులో చనిపోయారని ఆ పిల్లల బంధువులు చెబుతున్నారు.

పెదవుటుపల్లిలో ప్రతి ఏడూ పలెనే ఈ ఏడు కూడా జరిగే మేలాకు రెండు వేల మందికి పైగా క్రైస్తవ వ్యవసాయ కార్మికులున్నారనీ, ప్రతి ఏటా వరలే జోసెఫ్ తమ్మి మిషన్ వారు అన్నంతో చేసిన ప్రసాదం నంచి పెటారనీ, ప్రసాదం తినగానే తిన్నవారు వాంతులు చేసుకోవటం ప్రారంభించారనీ తెలుస్తున్నది. అందులో వారు భయపడిపోయి తలా ఒక దిక్కూ పరిపోవటం మొదలెట్టారు. ఇంతలో విజయవాడ వైపు వెళ్లే ఒక రైలు పెద అవుటుపల్లి స్టేషన్‌లో ఆగటంతో దాదాపు 200 మంది బాధితులు అందులోకి ఎక్కారు. రైలు విజయవాడ చేరిన పిదప వారిని స్టేషన్ నుండి హాస్పిటల్‌కు మోసుకు వెళ్ళవలసి వచ్చింది.

హాస్పిటల్లో చేర్చబడిన వారి పరిస్థితి దిగజారకుండా నిలకడగా వుందనీ, ఇది ఆశాజనకమైన విషయమనీ ప్రభుత్వవైద్యశాఖ ఆర్.ఎం.ఒ. డా. మహమ్మద్ నూరుద్దీన్ అన్నారు.

ఐక్యకాంగ్రెస్‌కు ఇందిర అధ్యక్షత: రాయ్ వెల్లడి

వారణాసి, జనవరి 15:

ఐక్యకాంగ్రెస్ పార్టీకి శ్రీమతి గాంధి అధ్యక్షతను ఉభయపక్షాలు అంగీకరించాయని కాంగ్రెస్ (బి) ప్రధానకార్యదర్శి శ్రీ కల్పనాథరాయ్ విలేకరులతో చెప్పారు. అయితే పార్లమెంటరీ పార్టీ నాయకత్వం విషయం ఇంకా తేలలేదని ఆయన అన్నారు.

గాలిపటం తెచ్చిన తంటా: నల్గొండలో 144 వ సెక్షన్

హైదరాబాదు, జనవరి 15:

నల్గొండ పట్టణంలో అరాచకానికి దిగిన ప్రజలను చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు.

రాళ్ళు విసురుడు వల్ల ముగ్గురు సబ్ ఇన్‌స్పెక్టర్లకు, ఒక కానిస్టేబుల్‌కు గాయాలు తగిలాయి. ఒక స్త్రీకి, ఇద్దరు పిల్లలకు స్వల్ప కాలింది. ఒక వ్యక్తి కత్తిపోట్లకు గురయారు. మరి నలుగురు దెబ్బలు తిన్నారు.

పట్టణంలో 144వ సెక్షన్ విధించారు. ముందు జాగ్రత్తగా కొందరిని అరెస్టు చేశారు.

ఎగురవేసిన ఒక గాలిపటం ఒక పవిత్ర స్థలంలోని చెట్టులో చిక్కుకోవడంతో ఈ గొడవ ప్రారంభమైంది. గాలిపటం ఎగుర వేసిన కుర్రవాడు ఆపటం కోసం చెట్టు ఎక్కినప్పుడు అతన్ని కొట్టారు. ఇది రెండువర్గాల మధ్య ఘర్షణ కిందకు మారింది.

రెండు వర్గాల ప్రజలూ దవుర్జన్యకాండకు, దహనాలకు పాల్పడ్డారు. రెండు ఇళ్ళు, ఒక లారీ, ఒక బస్సు, ఒక కారు ధ్వంసమయాయి.

ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉన్నదని, అదనపు బలాలు వెళ్ళాయని పోలీసు ఐ. జి. శ్రీ ఎం. వి. నారాయణరావు పి. టి. ఐ. విలేకరికి చెప్పారు.

వైద్యసుంకంవిధించేఆలోచన: చెన్నారెడ్డిప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 15:

ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి వైద్య విద్యాలయ స్థాపన, వైద్య పరిశోధనా సంస్థ, వైద్య పటభద్రులందరి సేవలను ప్రజలకు వినియోగించే పథకాన్ని మూడు మాసాల్లో తయారు చేయడానికి ఒకటి రెండూ వారాల్లో వైద్య ప్రవీణుల సంఘాన్ని తాము నియమించనున్నామని చెప్పారు. భిన్న వైద్యాల సమన్వయమే గాక, ప్రజలకు చవకగా చికిత్స లభించే మార్గాలు గూడా వారు సూచించవలసి ఉంటుందని, వైద్య సుంకం విధించే విషయం కూడా పరిశీలిస్తున్నామని ఆయన చెప్పారు. విశ్వ విద్యాలయాలనుంచి బయటకు వచ్చిన పటభద్రులెవరూ ప్రభుత్వంలోగాని, బయట గాని పని లేకుండా ఉండరాదని, అందుకు ప్రభుత్వము, ఆర్థిక సహాయ సంస్థలు తోడ్పడ గలవన్నారు.

కింగ్ కోఠీలో వైద్య పరిశోధనాసంస్థ ఏర్పాటుకు డా. ఎస్. ఎస్. మాథుర్‌ను ప్రత్యేకాధికారిగా ఏర్పాటు బేశామనీ, ప్రవీణుల సంఘంలో డా. రామలింగస్వామి, డా. జైన్ ఉండటానికి అంగీకరించారనీ, మరికొందరు వైద్యులను అంబులోపేస్తామన్నారు. ప్రవీణుల పథకాలు మూడేళ్లలో అమలు గావాలన్నారు. వైద్య పరిశోధనా సంస్థ ఏర్పాటుకు అడు చెప్పిన వారు ప్రతిఘటనను ఉప సంహరించుకున్నారనీ, ఏర్పాటు చెయ్యబోయేది ఆధునిక వైద్య చికిత్స పరికరాలు గల అత్యుత్తమ సంస్థ కావాలని తమద్యేయమన్నారు.

ముఖ్యమంత్రి దంపతులకు షష్టి పూర్తి సందర్భాన రవీంద్ర భారతిలో వివిధ వైద్య సంఘాల వారు నేడు సత్కారం జరిపారు. వైద్య శాఖామంత్రి శ్రీ ఎ.మదన్ మోహన్ సమావేశానికి అధ్యక్షతవహిస్తూ వైద్య సంఘాలవారు ఉత్తమ వైద్యునికి ఒక బంగారు పతకాన్ని ఇవ్వడానికి నిశ్చయించారనీ, ఈ ఏడాది అది వైద్యుడైన డా. మర్రి చెన్నారెడికి ఇచ్చారనీ చెప్పారు.

డా. జ్యోతికర్, డా. భావతి ప్రార్థనతో సభ ప్రారంభమైనది. సన్మాన సంఘ అధ్యక్షులు శ్రీ ఎన్. ఎన్. మారుడ్, డా. బంకట్ చంద్ర, వైద్యశాఖ డైరెక్టర్లు డా. భాస్కర రెడి, డా. రామణి, డా. వెంకట్రావు అనేక మంది వైద్యుల

కావలెను

ఇండియాలో స్వతంత్ర యశోశాలందు పనులకై శిక్షణనిచ్చి గవర్నమెంటువారు జరుపు పరీక్షలకు శ్రద్ధతో శిక్షణనిచ్చుటకు దరఖాస్తు దారులనుండి దరఖాస్తులు ఆహ్వానింపబడుచున్నవి.

అర్హత:— దరఖాస్తుదారుడు భారతీయుడుగానూ— 15 నుండి 29 వం. వయస్సు గలవారుగాను VIII నుండి S.S.C., P.U.C., B.A., B.Sc., (Passed or failed) చదివిన వారుగాను, అర్హత పొంది యుండవలెను. దరఖాస్తుదారులు తెలుగు, తమిళం, కన్నడము, మళయాళము మొదలైన భాషలలో ఏదేని ఒక్కటి మాతృభాషయై యుండవలెను. శిక్షణకాలము— మూడు నెలలు.

ఈ శిక్షణకు ఎన్నుకొనబడిన ప్రతి విద్యార్థికి 120 రూ. చొప్పున నెలయే వేతనము ఇవ్వబడును. ఎస్.సి., ఎస్.టి. వారలకు ప్రత్యేకమైన సంకేతాలతో ఇవ్వబడును. నోటు పుస్తకములు, హాస్టల్ వసతులు ఉచితముగా కాలేజి వారిచే కల్పించబడును. ప్రభుత్వ పరీక్షలో ఉత్తీర్ణులైన వారు రూ. 280 నుండి రూ. 420 జీతమువరకు గల ఉద్యోగములకు అర్హులు. దరఖాస్తు ఫారము, ప్రాస్పెక్టస్ 14—1—1979 తేదినుండి పొందవచ్చును. పోను మూలముగా దరఖాస్తు ఫారములు పొందుటకు 25 × 2 = 50 పైసలు పంపులు 23 × 10 సెం. మీ. కొలతలుగల కవరులో ఉంచి, ఈ క్రింది అడ్రసుకు పంపవలయును.

Director, T. A. T. Centre, 23, Amman Koil Street, Korayan Chavadi, Madras - 600 056

మునిసిపల్ ఆఫీసు, అనంతపురము

ఆర్. కా. పి. నెం. 9676/78 ఇ | తేది: 10—1—79

టెండరు నోటీసు

ఈ క్రింద కనుబరచిన వనులకు మునిసిపల్ కమీషనరు గారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే కాని 1—2—1979వ తారీఖు సాయంత్రము 4.00 గంటల వరకు మునిసిపల్ రిజిష్టర్డు కంట్రాక్టరు నుండి సీలువేసిన టెండర్లు స్వీకరించబడును. టెండరు షెడ్యూలు వేటలో 5వ కాలములో పేర్కొన్న రుసుము ధరావత్తు సొమ్ముతో పాటు 31—1—1979వ తారీఖు సాయంత్రము 4—00 గంటలలోగా మునిసిపల్ ఖజానాలో చెలించి ఆఫీసు పనివేళలలో మునిసిపల్ ఇంజనీరుగారిచే టెండరు షెడ్యూలు పొందవచ్చును. విషరతులు తెలుపకనే నిరాకరించుటకు మునిసిపల్ కమీషనరు గారికి సర్వహక్కులు గలవు.

వరుస నెం:	పని వివరము	ఏసీ మేటు మొత్తము	ధరావత్తు సొమ్ము	షెడ్యూలు రుసుము	కాలపరిమితి
		రు.	రు.	రు.	
1.	సాయినగరు ఆశోక నగరు మరియు డ్రైవర్ కాల్వ మీదుగా బెంగుళూరు రహదారిని కలుపు వరద వ్రాయునలి కంకర రహదారిని తారు రహదారిగా మార్చుట.	116400	5820 2వ్వర శాతము టెండరుతో పాటు చెలించవలెను. మిగతా 2వ్వర శాతము అడిగిన వారము లోపల చెలించవలెను.	40—00	రెండు నెలలు
2.	లక్ష్మీనగరు వందు కొన్ని కంకర రహదారులను నిర్మించుట.	42000	2100 డిటో	20—60	ఒక నెల
3.	జార్జిపేటలోని 5వ క్రాసు రహదారికి మెయిన్ రోడ్ జంక్షన్ నుండి మరమ్మతులు చేస్తూ తారు రహదారిగా మార్చుటకు.	37200	1860 డిటో	20—60	ఒక నెల
4.	అరవిందనగరులోని పోను ఆఫీసు ముందు గల కంకర రహదారిని తారు రహదారిగా మార్చుట.	21200	1060 డిటో	10—30	ఒక నెల
5.	19వ వారు రాణి నగరులోని మునిసిపల్ కలర నిరోధక షెడ్ (బస్‌లోషన్ షెడ్)కు మరమ్మత్తు లుపగైరా చేయుటకు.	11900	600	10—30	ఒక నెల
6.	5వ వార్డులో 5/205 యింటి నుండి 5/269 వరకుగల రహదారికి మరమతులు చేయుట	12000	600	10—30	ఒక నెల
7.	5వ వార్డులో 5/235 యింటి నుండి 5/107 వరకు గల రహదారికి మరమతులు చేయుట	12000	600	10—30	ఒక నెల

(సం) కేశవ ప్రసాద్,
కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసర్.

THIS LAST CHANCE SHOULD NOT BE YOUR LOST CHANCE!

కొద్దిరోజులే మిగిలి వున్నాయి

తమిళనాడు రాఫిల్ పొంగల్ బంపర్ డ్రా

2 ప్రత్యేక మొదటి బహుమతులు

3 ప్రత్యేక రెండవ బహుమతులు రు. 1 లక్ష ఒక్కొక్కటి
2 మొదటి బహుమతులు రు. 50,000 ప్రతి సీరీసులో
మొత్తం 13075 బహుమతులు రు. 41 లక్షలు

డ్రా తేదీ 24-1-79 - తిరునల్వేలిలో

టిక్కెట్ వెల రు 1 మాత్రమే ★ 10 సీరీస్ CK to CT
డైరెక్టర్ అఫ్ తమిళనాడు రాఫిల్, మద్రాసు—600 002.

బొంబాయిలో దౌర్జన్యాలు: వాణిజ్య వర్గాల ఖండన

బొంబాయి, జనవరి 15:

నగరంలో దౌర్జన్య సంఘటనలను ఖండిస్తూ రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడించడంపట వ్రముఖ వాణిజ్యపారిశ్రామిక వేత్తలు, కార్మికనాయకులు తమ ఆందోళన వెలిబుచ్చారు.

భారతీయ వాణిజ్య మండలి ఆధ్వర్యాన జరిగిన సభలో ప్రసంగిస్తూ ప్రఖ్యాత పారిశ్రామిక వేత్త శ్రీ నవల్‌తాతా గత కొంత సంవత్సరాలుగా పారిశ్రామిక రంగంలో ప్రభుత్వం నిర్వహిస్తోందని మూడ్తూ పూరు కోవడం పట వివరాలు వెల్లడించారు. తగాదా పరిష్కారానికి మధ్యవర్తిత్వం, రాజీ చర్చలు వంటి మార్గాలు వున్నవని, పైగా సమ్మెహక్కు, లాకౌట్ స్వేచ్ఛకూడా వున్నదని అటువంటప్పుడు దౌర్జన్యా లెందుకు జరగాలని ప్రశ్నించారు.

గత 25 ఏండ్లలో జాతీయ కార్మిక కాంగ్రెసు నాయకులతోనే, శ్రీ డాంగే తోను తాము ఘర్షణపడ్డామని, అయినా పరిస్థితి శాంతి భద్రతలకు విఘాతం కలిగించేట్టుగా ఏనాడూ దిగజారిపోనివ్వలేదని చెప్పారు. యూనియన్ల మధ్య పోటీ వున్న నందర్భాలలో గాని, దౌర్జన్యాలు జరిగి నట్టు ఆరోపణలు వున్న కేసులలో గాని అవి పరిష్కారమయ్యే వరకు పారిశ్రామిక ట్రిబ్యునల్ వివరణకు స్వీకరించ రాదని సూచించారు. దౌర్జన్యం జరిపించినట్టు ఏ కార్మిక నాయకునిపైనయినా అభియోగం నిర్ధారణ అయితే ఆట నాయకునికి యూనియన్ పదవి లేకుండా చేసేట్టు కార్మిక శాసనాలు సవరించవలసి వుంటుం దని అన్నారు. కార్మిక నాయకుడు శ్రీమన్ హార్ కొత్వాల్ మాట్లాడుతూ ప్రఖ్యాత పారిశ్రామిక వేత్త శ్రీ గోద్రేజుపై దౌర్జన్యాన్ని ఖండించారు.

ట్రయినింగ్

అంబాసిడర్ కారు ట్రైనింగ్ పేర్చి వెంటనే లైసెన్సులు ఇవ్వబడును. వివరములకు 1 రూపాయి పంపుట.

A.P.T.T. College (Recognised Arendelpet, 6th line, Guntur.2

ప్రకటన

స్టీల్ హౌస్. ఫోన్: 74893
[కాంగ్రెసులఫీసు రోడ్ కార్నర్]
పీలూరు రోడ్, విజయవాడ—2

అధునాతనమైన స్టెయిన్‌లెస్ స్టీల్, బ్రాస్, కాపర్ మొదలగు మెటల్స్‌లో పలు రకముల పాత్ర సామాన్లు, ప్రెషర్ కుక్కర్లు, బాయిలర్లు, ప్రజెంటేషన్ ఆర్టికల్స్ లభించును, మలభాయిదాల పద్దతులు కూడా కలవు. [విజయవాడ నివాసులకు మాత్రమే]

ఏజంట్లు కావలెను

ఈ క్రింది పూళ్లలో ఆంధ్రపత్రిక, ఆంధ్రచిత్ర వారపత్రిక, భారతులను వారి స్వాధీన బాధ్యతపై విక్రయించుటకు సమర్థులగు ఏజంట్లు కావలెను.

పూరు	జిల్లా
బొలారం	హైదరాబాదు
మోరాలి	,,
కుక్కుటపల్లి	,,

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
అటవీ శాఖ
ప్రకటన

ప్రభుత్వం వారిచే సరికి లాట్లుగా పెట బడిన సుమారు 5,000 ఘ. మీ. మారు జాతి వంట చెరకు ది. 22.1.1979 ఉదయం 11.00 గం. లకు జిల్లా అటవీశాఖాధికార్యాలయం, ఏలూరులో జిల్లా అటవీశాఖాధికారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని వేలము చేయబడును. ఇతర నిబంధనలకు జిల్లా అటవీ శాఖాధికారి కార్యాలయమునుండిగాని, వారికి సంబంధించిన రేంజి కార్యాలయమునుండిగాని పొందవచ్చును. పాటలో పాల్గొనదలచినవారు ముందుగా సరకు చూచుకొని పాటలో పాల్గొనవలయును.

(సం) బి. వి. రావు.
జిల్లా అటవీ శాఖాధికారి, ఏలూరు.
DGIPR 44/Advt/79

వార్తాకదంబం

అనంతపురం పురపాలక కంట్రాక్టర్ సంఘం

అనంతపురము పట్టణ పురపాలక సంఘములోని కంట్రాక్టరులు శ్రీ టి. పి. మారెప్ప (మాజీ యం. యల్. ఏ.) అధ్యక్షతన ఇటీవల సమావేశమై తమ కార్యక్రమాలను సవ్యముగా సక్రమ పద్ధతులతో నిర్వహించుకొనుటానికి ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకొన్నారు.

సమావేశమునకు 50 మంది కంట్రాక్టరులు హాజరైనారు. శ్రీ కేశీ జీరావు, శ్రీ పడి ఆంజనేయులు, శ్రీ కె. ఆనందరావు, శ్రీ కె. నారాయణస్వామి, శ్రీ బి. నారప్ప తదితరులు తామ వృత్తి రీత్యా ఎదుర్కొంటున్న సాధక బాధకాలను సమస్యలను గురించి రహస్యమే శంలో వివరించారు.

ఈ క్రిందివారు కార్యవర్గమునకు ఏకగ్రీవముగా ఎన్నికయ్యారు.

అధ్యక్షులు—(శ్రీ బి. రామాంజనేయులు, ఉపాధ్యక్షులు — శ్రీ బి. ఫకరుద్దీన్, శ్రీ హెచ్. యం. కేశ్‌జీరావు, కార్యదర్శి— శ్రీ బి. నారప్ప, సంయుక్త కార్యదర్శి— శ్రీ పి. ఆంజనేయులు, కోశాధికారి శ్రీ కె. నారాయణస్వామి.

జమ్మలమడుగు రోటరీక్లబ్ కార్యవర్గం

జమ్మలమడుగు రోటరీ కార్యవర్గానికి ఈ దిగువవారు ఎన్నికయ్యారు.

అధ్యక్షులు—(శ్రీ యు. సత్యనారాయణ, ఉపాధ్యక్షులు: కె. వి. సుబ్బరాయుడు, బి. తిరుపాలయ్య, కార్యదర్శి: శ్రీ . చంద్రశేఖర రెడి, సహాయ కార్యదర్శి—శ్రీ టి. ప్రిన్సి కేశరెడి, సార్‌జంట్ అట్ ఆర్మ్స్: కె. సి. తిరుమల కొండయ్య, కోశాధికారి—లింగాల రామయ్య, డైరెక్టర్లు—డాక్టర్ యం. పి. మువిరెడి, డాక్టర్ పి. ఈశ్వరయ్య, టి. నారాయణరెడి, భూపాళం సుబ్బరాయుసెటి, టి. సి. రామకృష్ణారెడి, యం. సుబ్బరాయు.

నంద్యాల పురపాలక సంఘం ఉద్యోగుల యూనియన్ కార్యవర్గం

నంద్యాల పురపాలక సంఘం ఉద్యోగుల యూనియన్ నూతన కార్యవర్గానికి ఈ దిగువ వారు ఎన్నికయ్యారు.

అధ్యక్షుడు : శ్రీ శంభు వెంకటేశ్వర్లు, కార్యదర్శి : శ్రీ ఎస్. అబుల్ ఖాదర్, కోశాధికారి: శ్రీ జి. వి. రామస్వామి, సభ్యులు : శ్రీయుతులు రహమాన్, విక్టర్ మోజెస్, కె. లక్ష్మయ్య, కె. అబ్రహం, ఎ. కృష్ణమూర్తి.

పులివెందుల సరస్వతి సాంస్కృతిక సంఘం

పులివెందులలోని సరస్వతి సాంస్కృతిక సంఘం నూతన కార్యవర్గానికి ఇటీవల ఎన్నికలు నిర్వహించబడినాయి. ఈ దిగువవారు కార్యవర్గానికి ఎన్నికయ్యారు.

అధ్యక్షుడు: శ్రీ ఎస్. ఎ. నారాయణరెడి, కార్యదర్శి: శ్రీ ఎస్. అంజనేయులు, క్రీడల కార్యదర్శి: శ్రీ ఎస్. కరుణాకరరెడి, సభ్యులు: సర్వశ్రీ ఎం. వోబులరెడి, డి. కొండారెడి, వై. పుల్లారెడి, ఎం. రంగారావు, సి. వీరభద్రప్ప, డాక్టరు రంగారెడి.

పులివెందులలో లైసెన్సులేని తుపాకి పట్టివేత

పులివెందుల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. రవిశంకర్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎ. పుల్లారెడి, లింగాల సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ జె. వెంకటరాజు పట్టణానికి ఒక మైలు సమీపంలకి గల శ్రీరంగనాథస్వామి ఆలయంవద్ద కేశంరెడి చెన్నారెడిని అరెసు చేశారు. అతనివద్దనున్న లైసెన్సులేని నాటు తుపాకిని స్వాధీనం చేసుకున్నారు. కడపజిల్లా ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు చెన్నారెడిని హాజరు పరచారు. జ్యుడీషియల్ కస్టడీలోకి పంపారు.

బనవాసిలో యస్. యస్. యస్. శిబిరం

ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రాం ఆఫీసరు శ్రీ పి. వి. రాజా నాయకత్వమున బనవాసిలో 10 రోజుల యస్. యస్. యస్. శిబిరం నిర్వహించబడింది. ఆదోని ఆర్ట్స్, సైన్సు కాలేజీకి చెందిన 50 యస్. యస్. యస్. వాలంటీర్లు శిబిరంలో పాల్గొన్నారు. పశు సంవర్ధక డిప్యూటీ డైరెక్టరు శ్రీ పి. నందయ్య శిబిరాన్ని ప్రారంభోత్సవం చేశారు.

యస్. యస్. యస్. వాలంటీర్లు బనవాసి పరిసరముండి కందనాతి గ్రామానికి 2. కి.మీ. పొడువున లింకు రోడ్డును వేశారని, బనవాసి పరిసరాలలో ఒక తోటకు, బాల బాలికలకుగాను ఆట స్థలమును ఏర్పాటు చేయడం జరిగిందని ప్రోగ్రాం ఆఫీసరు శ్రీ పి. వి. రాజా అన్నారు.

ముగింపుసమావేశం శ్రీనాగరాజరావు అధ్యక్షతన జరిగింది. శ్రీ బి. వి. రెడ్డి, డా. చంద్రమవుళి, కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ యం. జి. నరసింహమూర్తి ప్రసంగించారు. ఆదోని టి. బి. సి. ఎన్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ వెంకట సుబ్బారెడ్డి యస్. యస్. యస్. వాలంటీర్లకృషి, సేవా నిరతిని కొనియాడారు. శ్రీ కే. హెచ్. కృష్ణారావు వందన సమర్పణ చేశారు.

నిజామాబాదుజిల్లాలో భాషా కమిషను పర్యటన

శ్రీ వండేమాతరం రామచంద్రరావు అధ్యక్షతన గల అధికార భాషా కమిషను డిసెంబరు నెలలో నిజామాబాదుజిల్లా పర్యటించింది. అధ్యక్షులతో బాటు సభ్యులు డా. దాశరథి, శ్రీ ఎస్. టి. పి. వి. కూర్మాచార్యులు, శ్రీ ఎస్. పి. భుజంగరాయశర్మ, కమిషను కార్యదర్శి శ్రీ జి. రామకృష్ణారావు పర్యటనలో పాల్గొన్నారు. కమిషను కామారెడ్డి, నిజామాబాదు, ఆర్మూరులలో గల ప్రభుత్వ కార్యాలయాలు సందర్శించి అక్కడ తెలుగు నాడుక గురించి పరిశీలించింది. నిజామాబాదులో జిల్లా అధికారుల సమావేశంలో పాల్గొన్నారు. అధికార భాషాకమిషను అధ్యక్షులు శ్రీ రామచంద్రరావుగారు పసంగిస్తూ 1979 మార్చి చివరినాటికి ప్రభుత్వం ఆదేశించిన అన్ని కార్యకలాపాలకు తెలుగు తప్పనిసరిగా ఉపయోగించాలని అయన ఉద్బోధించారు. ప్రభుత్వ ఆదేశాలను పాటించకుండా కార్యకలాపాలలో ఇంగ్లీషును ఉపయోగించడం అవిదేయత క్రిందికి రాక తప్పదని అయన అన్నారు. జిల్లా కలెక్టరు శ్రీ కె. సి. మిశ్రా మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలను అన్ని కార్యలయాలలో తప్పకుండా పాటించేటట్లు తగిన చర్యలు తీసుకొంటామని తాము కూడ స్వయంగా ఉత్తరువులు అన్నింటిని తెలుగులో వ్రాస్తామని అన్నారు.

నల్గొండజిల్లాలో మరో 4 బాలవాడీలు స్థాపన

బాలల సంవత్సరం సందర్భంగా నల్గొండ తాలూకా తిప్పర్తి, దేవరకొండ తాలూకాలోని సిండ్లిపాకల గ్రామాలలో రెండుబాలవాడీలు నెలకొల్ప బడినాయి.

జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యాన హౌటుప్పల్, హుజూర్ నగర్‌లలో కూడా రెండు బాలవాడీలు ప్రారంభించబడినాయి. ఈ కార్యక్రమానికి గాను రాష్ట్ర ప్రభుత్వం వర్తమాన సంవత్సరంలో రు 39,800 లు మంజూరు చేసింది.

సిండ్లిపాకల సర్పంచ్ శ్రీ పాండురంగారావు పెండ్లి పాకలలో బాలవాడి కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు. జిల్లా స్త్రీ సంక్షేమ అధికారి కుమారి శ్యామల రెడ్డి బాలల సంవత్సరం ప్రాముఖ్యతను గురించి వివరించారు. మహిళ సంక్షేమ విస్తరణాధికారి శ్రీమతి సుశీల వందనసమర్పణ చేశారు.

సరిహద్దు ప్రాంతాల భద్రతకు ఎక్కువగా సైనికులనియామకం

కలకత్తా, జనవరి 15:

సరిహద్దు ప్రాంతాలు మరింత భద్రంగా ఉండేందుకు, సైనికులను ఎక్కువగా ఆ ప్రాంతాలో నియమించే విషయం ఆలోచిస్తున్నామని రక్షణ మంత్రి శ్రీ జస్వీందర్ సింగ్ భక్షీవారం ఇక్కడ అన్నారు. విలియమ్ కోటలోని తూర్పు స్కంధావారం ప్రధాన కార్యాలయంలో సీనియర్ సేనాధికారులతో ఇష్టాగోష్ఠి జరుపుతూ ఆయన ఈ మాట అన్నారు.

సైనిక బలాలను తగ్గించే ఆలోచన లేదని, అయితే త్రివిధ బలాలను ఆధునికం చేసి, ఆధునాతన ఆయుధాలను వాడుకలోకి తెచ్చే సందర్భంగా మరికొందరిని సైన్యంలో చేర్చాల్సిన అవసరం ఉండకపోవచ్చునని ఆయన చెప్పారు.

విదేశాలనుంచి కేవలం విమానాలనే మనం కొనడం లేదని, వాటితో పాటు వాటి సాంకేతిక నైపుణ్యాన్ని కూడా సంపాదిస్తున్నామని ఆయన పేర్కొంటారు.

సేనాధికారుల బదిలీలు తరచుగా జరగడం బాగుండదని, అందువల వారి పిల్ల చదువులు దెబ్బతింటాయని అన్నారు. అయితే సెంట్రల్ స్కూళ్ళు అన్ని చోటా ఏర్పాటు అయినందున పిల్ల చదువుల సమస్య అంతగా ఉండకపోవచ్చు నన్నారు. అయినా బదిలీల వల చదువుకునే పిల్లలకు ఇబ్బంది లేకుండా అలవెన్సు ఇచ్చేటి విషయం ఆలోచించగలమన్నారు. విద్యా సంవత్సరం మధ్యలో బదిలీలు లేకుండా చూడటం బాగుంటుందని సూచించారు.

మాజీ సైనికుల పునరావాసం సమస్య పరిశీలించేందుకు అధ్యయన బృందాన్ని పంపిస్తామని, అయితే కొందరు తమ స్వగ్రామాలకు దూరంగా ఉద్యోగాలలో చేరడానికి ఆంతసుముఖతచూపడంలేదనియనవన్నారు.

గుర్తుంచుకోండి

గుప్తాజీ వారి మీనాబజార్‌లో అమ్మకాలకు

నేడే ఆఖరు రోజు!

ఎస్. డి. హాల్, రాంకోఠి, హైదరాబాద్.

వేళలు: ఉ. 9—45 నుండి 1 & సా. 3—30 గం. నుండి రా. 7 గం. వరకు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - అటవీ శాఖ

గవర్నమెంటు సామిల్లు డివిజను — రాజమండ్రి

వాడిన మిషనరీ సామాన్లు, జీపు సామాన్లు వేలం నోటీసు

1977—78 సామిలు డివిజను వేలం నోటీసు నిబంధనల నుసరించి యీదిగువ సుదపరించిన వాడుక చేసిన సామానులు "వున్నవి వున్నటులనే" యీ దిగువ పంతకము చేసిన వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని తేదీ 20—1—1979 ఉదయం 11 గంటలకు గవర్నమెంటు సామిలు ఆవరణలో బహిరంగముగా వేలం వేయబడును. పాట ముందుగా సరుకు వేలం వేయు మొత్తములను చూసుకొనవచ్చును. వేలం తదుపరి ఎట ఆక్షేపణలు అంగీకరింపబడవు.

	వివరములు	సుమారు పరిమాణము
1.	రంపములు (వాడి తీసివేసినవి 7.5 సెం.మీ మరియు 1.5 సెం.మీ. వెడల్పు గలవి)	8000 మీటరులు
2.	20 లీటర్లు, 200 లీటర్లు కెపాసిటీగల కాలీడమ్ములు	66 నెంబర్లు
3.	వాడకమునకు పనికిరాని ఎలక్ట్రికల్ ఆర్మేచర్లు చిన్నవి	88 నెంబర్లు
4.	వాడకమునకు పనికిరాని బేరింగులు, (డిల్స్), జాకీలు, కటింగ్ ప్లేయర్లు, ఇనుప చువ్వలచివర ముక్కలు, మరియు ఇతర సామానులు.	వేలం సమయములో తెలియ చేయబడును.
5.	కాలీ సిమెంటు సంచులు	650 నెంబరులు
6.	పనికిరాని, జీపు, లారీ టైరులు వగైరాలు.	వేలం సమయములో తెలియ జేయబడును.
7.	పనికిరాని 'ఎ' బెల్టులు	384 నెంబర్లు.
8.	చిత్తుకాగితములు	1000 కేజీలు

వేలం నిబంధనలు, యితర వివరములకు ఆఫీసు పని చేయు వేళలో యీదిగువ వారిని 8—1—1979 నుండి సంప్రదించవచ్చును.

(సం) ఎ. పి. అవస్తీ,
జిల్లా అటవీ శాఖాధికారి,
గవర్నమెంట్ సామిల్లు, రాజమండ్రి.

DGIPR No. 50 Advt/79

ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు

హౌసింగ్ ఇంజనీర్ I వారి కార్యాలయము
హైదరాబాద్-500001.

టెండరు నోటీసు

నెం. 24/HEI/78—79 తేది 11—1—1979

కాంట్రాక్టు స్వభావం కై I (లంప్ సమ్)

ఈ దిగువ పనులు చేయుటకు సీలువేసిన టెండర్లు ది. 12—2—1979వ మ. 3 గం. వరకు అందుకొనబడి సదరు టెండర్లు అదేరోజు మ. 3.10 గం. లకు తెరువబడును.

వరుస నెం.	పని పేరు	ధరావతు సొమ్ము రూ. లో (1వ్వర)	టెండరు డాక్యుమెంట్ ఖరీదు (తిరిగి ఇవ్వబడదు)	పని పూర్తికి గడువు	అర్హతకు కాంట్రాక్టర్ల కనీస తరగతి
1.	గ్రేడ్ I క్రింద కరీంనగర్‌లో 7 మధ్యాదాయవర్గ గృహములు నిర్మించుట (మిగిలివున్న పని) (2వ పిలుపు)	2960	52.50	9 నెలలు	IIIవ తరగతి సివిల్
2.	గ్రేడ్ II క్రింద కరీంనగర్‌లో 42 అల్పాదాయవర్గ గృహములు నిర్మించుట (మిగిలివున్న పని) (2వ పిలుపు)	8575	105.00	9 నెలలు	IIవ తరగతి సివిల్
3.	గ్రేడ్ III క్రింద కరీంనగర్‌లో 59 అల్పాదాయవర్గ గృహములు నిర్మించుట (2వ పిలుపు)	8850	105.00	9 నెలలు	IIవ తరగతి సివిల్

టెండరు డాక్యుమెంట్లకై వాటి ఖరీదును లొక్కంగా లేదా మనియార్డరు ద్వారా చెల్లించి దరఖాస్తులను 1—2—1979 వరకు పంపవలెను. టెండరుషెడ్యూళ్ళు అమ్మకము నకు ది. 5—2—1979 నుండి 6—2—1979 వరకు అభించును. టెండరుషెడ్యూళ్ళు పోను ద్వారా కోరినచో పోనల్ ఖర్చుల క్రింద అదనంగా రు. 5 చెల్లించిన పోను ద్వారా పంపబడును. ఇతర వివరాలు ఈ క్రింది సంతకందారుని నుండి పొందవచ్చును.

పి. వి. ప్రభాకరరావు,
హౌసింగ్ ఇంజనీర్ నెం. I.

జాతీయ గ్రామీణ ఆటల పోటీలు

విలువిద్యలో ప. బెంగాల్‌కు టీమ్ ఛాంపియన్‌షిప్

విజయవాడ, జనవరి 15 : ఇక్కడ జరుగుతున్న జాతీయ గ్రామీణఆటలపోటీల్లో నిన్న సాయంత్రం పశ్చిమ బెంగాల్ జట్టు 70 మీటర్ల విలువిద్య పోటీల్లో 2160 పాయింట్లకుగాను 581 పాయింట్లు సంపాదించి టీమ్ ఛాంపియన్ షిప్‌ను సాధించింది. అదే గాకుండా అదే పోటీలో వరుసగా మొదటి మూడు స్థానాలను సంపాదించి తన రాష్ట్రానికి అఖండ విజయం చేకూర్చి పెట్టింది.

మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎస్. రాము 44 కిలోల బరువు తూకం క్రింద, మధ్యప్రదేశ్‌కు చెందిన పరేష్ కుమార్‌పై మూడు నిముషాలు పోరాడి అతడిని చిత్తుచేసి రెండవ రౌండుకు వచ్చారు. జాతీయ పోటీ కుస్తీలలో మొట్టమొదటి రౌండు ఆంధ్రుడు గెలవడం ఇదే ప్రథమ పర్యాయం. ఆంధ్ర బాలికలకు రెండు విజయాలు నిన్న సాయంత్రం లభించాయి. ఈ టోర్నమెంట్లు లీగ్‌కమ్‌నాకౌట్ పద్ధతిపై జరుగుతున్నాయి.

పోటీల ఫలితాలు: బాలురు కబడ్డీ: హర్యానా జమ్మూ కాశ్మీర్‌పై 52—19 పాయింట్లతోను, హిమాచల్‌ప్రదేశ్ అస్సాంమీద 21—6 పాయింట్లతోను, మధ్యప్రదేశ్ తమిళనాడు జట్టుపై 84—24 పాయింట్లతోను విజయం సాధించారు. కోకో: మహారాష్ట్ర కేరళను 17—2 పాయింట్లతోను, గుజరాత్ మధ్యప్రదేశ్‌ను 8—7, పాయింట్లతోను, వోడించారు.

బాలికలు కబడ్డీ: కర్ణాటకను 94—14 పాయింట్లతోను, ఆంధ్రప్రదేశ్ త్రిపురను 38—18 పాయింట్లతోను విజయం సాధించారు.

కోకో: ఆంధ్రప్రదేశ్ గోవాపై ఒక ఇన్నింగ్స్ 4 పాయింట్లతో విజయం పొందింది. బాగాల్పై మొదటి ఇన్నింగ్స్‌లో పూర్తిగా 7 నిముషాలు పరుగెత్తి తన ఆంధ్ర జట్టుకు విజయం చేకూర్చింది.

పశ్చిమ బెంగాల్ తుదిపోరులో 8—0 స్కోరుతో విజయం పొందింది.

విలువిద్య: 70 మీటర్ల ఇండివిడ్యువల్ టీమ్ ఛాంపియన్ షిప్: పశ్చిమ బెంగాల్ 581 పాయింట్లు, మేఘాలయ 135 పాయింట్లు, ఆంధ్రప్రదేశ్ 121 పాయింట్లు 70 మీటర్ల మూటింగు వ్యక్తిగత ఛాంపియన్ షిప్: నిర్మలదత్ 187 పాయింట్లు, ప్రతాప్‌దాస్ 172 పాయింట్లు, తాపర్‌దాస్ 161 పాయింట్లు.

కుస్తీ పోటీ: 40 కిలోలు: గిరిధర్ (ఉత్తరప్రదేశ్), రమేష్ దత్తు (కేరళ)ను, నిజేంద్రసింగ్ (హర్యానా) రూప్‌సింగ్ (మధ్యప్రదేశ్)ను, మహ్మద్ షకీల్ (పంజాబ్) సన్‌సింగ్ (జమ్మూ కాశ్మీర్)ను వోడించారు. 44 కిలోలు: ఎం. డి. నుబాస్ (పంజాబ్) బాస్‌దాస్ (కర్నాటక)ను, రమేష్

ఆర్.టి.సి.సిబ్బంది మెరపుసమ్మె

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జనవరి 15 : ఆర్. టి.సి. సిబ్బంది నిన్న సాయంత్రం పాలుగుగంటల పేపు ఇక్కడ మెరపు సమ్మె చేశారు.

బి. డి. పార్టికి చెంది మస్టీలో ఉన్న ఇద్దరు కానిస్టేబుళ్ళు ఒక ఆర్.టి.సి. డ్రయివరుపై దౌర్జన్యానికి పాల్పడినట్లు ఆరోపణలో కూడిన ఉదంతం ఈ సమ్మెకు దారితీసింది.

సాయంత్రం 6—30 గంటల ప్రాంతంలో ఒక వ్యక్తి మూడు వాలుగు బస్సులలోనికి ఎక్కి దిగుతూ ఉండటం గమనించిన కానిస్టేబుల్ అతనివారో దొంగ అయి ఉంటాడని భావించి, పోలీసు స్టేషనుకు తీసుకొని వెళ్లాడని, తరువాత అతను డ్రైవరు అని చెప్పడంతో వదిలి వేశారని పోలీసులు తెలియచేశారు.

ఆ డ్రయివరు బంధువుల రాకకోసం వేచిచూస్తూ బస్సుల్లో వెదకుతున్నాడని, ఆ డ్రయివరును పోలీసులు కొట్టారని, ఆ కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేయాలని బస్సుల సిబ్బంది కోరారు.

ఈ సంఘటన జరిగిన అనంతరం సిబ్బంది ఎక్కడి బస్సులను అక్కడ ఆపివేశారు. బస్సుస్టాండ్ లోపల, చుట్టూ ఉన్న మూడు ప్రధానమైన రహదారులపైన వందకుపైగా బస్సులు ఎక్కడి అక్కడ నిలిచిపోయాయి. పట్టణానికి చెందినవారు బస్సులు దిగి ఇళ్లకు పోగా, చాలామంది ఇంకా ఇతర ప్రాంతాలకు వెళ్లవలసిన ప్రయాణికులు బస్సుల్లేమ, ఇతర ప్రాంతాలకు పోయేందుకు బస్సోస్టేషన్‌కు చేరిన ప్రయాణికులు మొత్తం వేల సంఖ్యలో నిలిచిపోయి తీవ్ర దురవస్థకు గురయ్యారు.

సమాచారాన్ని కోల్పోయిన ప్రయాణికులు అటు సిబ్బందిని, ఇటు పోలీసులను కూడా దుయ్యబట్టడం ప్రారంభించారు.

7 గంటలకే అక్కడ చేరిన డి. ఎస్. పి. శ్రీ ఐ. వెంకటేశ్వర్లు విచారణ ప్రారంభించగా, ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, కానిస్టేబుల్స్ ట్రాఫిక్ నర్దుబాటులో నిమగ్నమయ్యారు.

కానిస్టేబుల్ నేరం లేశాడని నిర్ధారణ అయిన పక్షంలో తగిన చర్యతీసుకొంటామని డి. ఎస్. పి. సిబ్బందికి తెలియజేశారు.

ప్రయాణికుల అసహనాన్ని, పోలీసు అధికారి వాగ్దానాన్ని పరిగణలోనికి తీసుకొన్న సిబ్బంది ఎట్టకేలకు రాత్రి 11 గంటలదాటిన కొద్దిసేపటికి బస్సులను కదల్చారు.

తెల్లార

గంటల పంచాంగం

1979 జనవరి 16 మంగళవారం శ్రీ శార్వరి యుత్తరాయణ వసంత ఋతు పుష్య బహుళ తదియ రా. 8—30, మఘ పూర్తి, వర్జ్యం సా. 5—97 ల 6—55 కు.

1979 జనవరి 17 బుధవారం బహుళ చవితి రా. 11—07, పూ. పు. పూర్తి, వర్జ్యం మ. 3—40 ల 5—28 కు.

శివలెంక శంభుప్రసాద్ సంపాదకుడు (1938 - 1972)

ఆంధ్రపత్రిక

ఒకటికి రెండు దొంగరించిన నకిలీ యాప్రీయతలు తనమనందుకుమంచి నోరూరించు నవి పేయతనికి సరాయతనము పరమధర్మవధులు కిల్లన్, (మహాభారతము)

శ్రీ శార్వరి యుత్తరాయణ వసంత ఋతు పుష్య బహుళ తదియ మంగళవారం

ఇరాన్ భవితవ్యం

ఇరాన్‌లో సైనిక పాలన అంతరించి శ్రీ షాపూర్ భక్తియార్ ప్రధాన మంత్రిగా పౌర ప్రభుత్వం ఏర్పాటయినా, అక్కడ పరిస్థితులు కుదుటపడుతున్న జాడ కనిపించడం లేదు. ఇదివరకులాగా విశేష ప్రాణ నష్టంతోకూడిన దౌర్జన్య సంఘటనలు అంతగా లేకపోయినా, షా వ్యతిరేక ప్రదర్శనలు జరుగుతూనే ఉన్నాయి. తమ ప్రభుత్వానికి పార్లమెంటు ఆమోదం లభించి, షా దేశం విడిచిపోయిన తర్వాత, దేశంలో ప్రశాంతి ఏర్పడగలదని మాతన ప్రధాని శ్రీ భక్తియార్ ఆశిస్తున్నారు. కాని ఆ ఆశ ఎంతవరకు నెరవేరగలదో చెప్పడం కష్టం. షా కు విధేయంగా ఉన్న పార్లమెంటు, షాచే నియమింపబడిన ప్రభుత్వాన్ని ఆమోదించడం ఏమంత కష్టం గాకపోవచ్చు. కాని పార్లమెంటు ఆమోదాన్ని ప్రజలు ఎంత వరకు శిరసావహిస్తారనేదే ప్రశ్న. ప్రజలలో అత్యధిక సంఖ్యాకులు అయితుల్లా ఖోమానీ నాయకత్వాన్నే కాంక్షిస్తున్నట్లు కనిపిస్తోంది. 'షా నశించాలి, ఖోమానీ వర్ధిల్లాలి' అంటూ ఎక్కడ చూచినా ప్రదర్శకులు చేస్తున్న నినాదాలనుబట్టి పరిస్థితి ఏమిటో కొంత అర్థం చేసుకోవచ్చు. ఖోమానీ పియా మత వర్గం ప్రధాన నాయకుడు కూడా గనుక, ఇరాన్‌లో ఇప్పటి సంక్షోభానికి ముఖ్య కారకులయిన షియా వర్గీయుల అనుకూల్యం భక్తియార్‌కు లభించడం కష్టమనే అనుకోవచ్చు. ఇరాన్ సైన్యం విషయంలో కొంతవరకు షా కు అండగా నిలిచినా, షా దేశం విడిచి వెళ్ళిన తర్వాత నూతన ప్రభుత్వానికి సైన్యం విధేయంగా ఉండక పోవచ్చని, తిరుగుబాటు ద్వారా అధికారాన్ని హస్తగతం చేసుకోడానికి ప్రయత్నించవచ్చునని పలువురు శంకిస్తూనే ఉన్నారు. పూర్వాపరాలు బాగా తెలిసిన అమెరికాయే ఇట్లా శంకిస్తున్నదంటే ఇందులో కొంత నిజం ఉండకపోదనే అనిపిస్తుంది.

కనుకనే భక్తియార్ ప్రభుత్వం అర్ధంతరపు ఏర్పాటు మాత్రమేనని, ముందు ముందు పరిణామాలు మరో విధంగా మారవచ్చునని విషయజ్ఞులైనవారు భావించడం జరుగుతోంది. షా దేశం విడిచిపోవాలనడంతో ప్రారంభమైన ఉద్యమకారుల కోర్కె షాను అరెస్టుచేసి విచారణకు నిలపాలని, అంతేగాక ఇరాన్ ముస్లిం రిపబ్లిక్‌గా అవతరించడం అవసరమనేటంతవరకు వెళ్ళింది. షా చేనామినేట్ చేయబడిన భక్తియార్ ప్రభుత్వం ఈ కోర్కెలకు తల ఒగ్గడమన్నది అసంభవం. ఉద్యమం మళ్ళీ తీవ్రమయ్యే పక్షంలో సైన్యం అండతో అణచడానికి ప్రయత్నించడమో, లేక అధికారాన్ని త్యజించి వైదొలగడమో తప్ప అయనకు గత్యంతరం ఉండదు. ఇందులో ఏది జరిగినా తిరిగి సైనికాధిపత్యం తప్పదు.

అయితే ఇరాన్ వ్యవహారంలో ముఖ్యంగా సైన్యంలో పలుకుబడి గలిగినట్లు చెప్పబడుతున్న ఆమెరికా కొంత చొరవ తీసుకుంటే పరిస్థితి మరో రకంగా ఉండే అవకాశం లేకపోలేదు. షా ప్రవాస జీవితానికి అమెరికా అంగీకరించింది. తిరుగుబాటు చెయ్యవద్దని సైన్యానికి సలహా ఇచ్చింది. ఇప్పుడిప్పుడు ఖోమానే వర్గంలో కూడా సంబంధం పెట్టుకునే సూచనలు కూడా కనిపిస్తున్నాయి. తాను మార్క్సిస్టును కానని, అమెరికా అంటే ద్వేషం లేదని ఖోమానీ కూడా అంటున్నారు కనుక పరిస్థితిని అర్థం చేసుకుని, ఆయనపట్ల అమెరికా అనుకూలంగా మారినా ఆశ్చర్యం లేదు.

ఏమయినా ప్రస్తుతానికి అంతా అనిశ్చితంగా ఉన్నట్లుంది. షా నిష్క్రమణతో రాజీ పడతారా? లేక రాజ్యాధికారంకోసం మళ్ళీ పోరాటాన్ని తీవ్రం చేస్తారా? ఇందులో బయటివారి ప్రమేయం ఎంత ఉంటుందన్నది తెలిస్తేగాని ఇరాన్ భవిష్యత్తు ఏమవుతుందో ఊహించలేము.

ఆంధ్రమహిళాసభ సేవలు: కేంద్ర ఆరికమంత్రి ప్రశంస

హైదరాబాదు, జనవరి 15: ఆంధ్ర మహిళాసభ ఆవరణలో మాతనంగా నిర్మింపబడిన "కన్‌వాలిసెన్స్‌వారు కు" కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ హెచ్. ఎం. పటేల్ ఆదివారం నాడు ప్రారంభించారు. దీనికి రు. 55 వేలు ఖర్చయింది. విజాం ధర్మనిధి నుంచి రు. 25 వేలు, తిరుమల దేవస్థానం నుంచి రు. 10 వేలు, దొరబ్జీ తాతా ధర్మనిధి నుంచి రు. 10 వేలు, రతన్ తాతా నిధినుంచి ఆంధ్ర మహిళా సభ తరఫున చెరి రు. 5 వేలు, విరాళంగా అందాయి. ఆరోగ్యమంత్రి శ్రీ మదన్ మోహన్ సామూహిక ఆరోగ్య పరిశోధన కేంద్రానికి ప్రారంభోత్సవం గావించారు.

శ్రీ వింతా సుణి దేశ్‌ముఖ్ 84వ జన్మదినం కూడా కలసి వచ్చింది. శ్రీ హెచ్. ఎం. పటేల్ కేంద్ర ఆరోగ్య శాఖ రు. 90 వేలు ఈ కారియా— వాస్కులర్ యూనిట్‌కు సామగ్రి కొనుగోలుకు గాను మంజూరు చేసింది. దేశ్‌ముఖ్ దంపతులు సమక్షంలో శ్రీ పటేల్ ప్రశంసించారు.

ప్రతి పౌరుడు ఇటువంటి కృషిని అర్థంగా తీసుకోవాలని కోరారు. ఇటువంటి స్వార్థ రహిత, దీక్షా బద్ధులయిన ప్రజా సేవకులే జాతి నైతిక ప్రతిష్ఠను ఇనుమడింపజేయ గలరని సూచించారు. శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్‌కు ప్రతిహోమన్ అవార్డు ఇవ్వబడిందని, అక్కడ ఆమెకు అభినందనలు అందజేస్తారని వెల్లడించారు.

భారతీయ వైద్య పరిశోధనా మండలి డైరెక్టర్ జనరల్ శ్రీ పి. గోపాలన్ ఆరోగ్య సేవలు గ్రామీణ ప్రాంతాలకు లభించేలా చూడడమే ఈనాడు ఒక పెద్ద సవాలు అన్నారు. అధ్యక్షత వహించిన గవర్నరు శ్రీ అబ్రహాం మాటాడుతూ మహిళాసభ విజయాలను మెచ్చుకున్నారు. స్వచ్ఛంధ సేవలు, ఎంత శక్తివంత మయినవో ఈ సంస్థ నిరూపించ గలిగిందన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి, శ్రీమతి దుర్గాబాయి రచించిన పుస్తకం ఆవిష్కరించారు. ప్రారంభంలో శ్రీమతి దుర్గాబాయి స్వాగత మిచ్చారు.

11మంది ఇం.కాం. కార్యకర్తల అరెస్టు

చండీగఢ్, జనవరి 15: పంజాబ్ మాజీ మంత్రి శ్రీ ప్యారాలాల్ ధనోవాలియా నాయకత్వాన 11 మంది ఇందిరా కాంగ్రెస్ కార్యకర్తలు పంజాబ్ రాజభవన్ ఎదుట అరెస్టు అయినారు.

రాష్ట్ర ప్రభుత్వం పౌర స్వాతంత్ర్యాలను అణచేస్తున్నందుకు ప్రారంభించిన ఆందోళన సందర్భంగా వీరు అరెస్టు అయినారు.

రాజాజీ-కొన్ని జ్ఞాపకాలు

(గత సంచిక తరువాయి)

4

శ్రీ రాజాజీతో ఏ కాంగ్రెసేతర మాటాడినా ఆ సంభాషణ ఎంతో విజ్ఞాన దాయకమని చెప్పక తప్పదు. ఆయనతో పాటు జైళ్ళలో సన్నిహితంగా కాలక్షేపం చేసిన భాగ్యం కలవారందరూ ఆ అనుభవాన్ని పొందేరు. 1941 సం. రంలో ఒక ఏడాది పాటు ఆయనతో తిరుచునాపల్లి జైలులో నున్న వారందరికీ ఆయన అంతో అభిమానపాత్రులైనారు. ఆ జైలు నొక విశ్వవిద్యాలయంగా చేసిన వారిలో ముఖ్యుడు రాజాజీ. ఆయన దగ్గర రామాయణం చదువుతుండేగాక లోకూర్చుంటే వాల్మీకి పూహకందని విశేషాలు కూడా గోచరమవు అయేవి. షేక్స్పియరు నాటకాలను ఆయన పాటం చెపుతుంటే అంతో ఆనందదాయకంగా ఉండేది. భగవద్గీత, భారతం మొదలైన మహత్తర సాహిత్యాన్ని ఆయన వివరీకరిస్తుంటే అరటిపండు వలిచి పెట్టినంత మధురంగా ఉండేది. సాంస్కృతిక కాలక్షేపమేకాకుండా అందరితో అంతో అరాసాగా కాలక్షేపం చేసేవాడు. కొత్తగా జైలుకొచ్చిన ప్రముఖులైన వారు బెంగపడకుండా సేకరు మేకక్కుండా కూడా చేసి చూపిస్తుండేవాడు. క్రమశిక్షణ తప్పకుండా అందరితో పాటు భోజన పంపారాది వంక్తులలో పాల్గొనేవాడు.

వ్యక్తులను వారి సామర్థ్యాలను, బలహీనతలను కొలచి వర్ణించడంలో రాజాజీ చాలా సున్నితాన్ని ప్రదర్శించేవాడు. రాజకీయ జీవితంలో పని చేస్తుండిన ఒక యువతి ఎప్పుడూ తనకేదో జబ్బున్నదని అనుమానంతో బాధ పడుతుండేది. ఒక సారి ఆమెను గురించి చెపుతూ, 'ఆమెకేమీ జబ్బు లేదు పెళ్ళి చేసుకోక బాధ పడుతోంది' అన్నాడు. కొద్ది రోజులకామె పెళ్ళి చేసుకుని ఏ జబ్బూ లేకుండా హాయిగా ఉంది.

మరొక ధనికుడైన శాసన సభ్యుని గురించి ప్రస్తావిస్తూ 'అల్పాటుకొద్దీ ఆయన తన దగ్గర డఫేదారు పదవికి కూడా తానే దరఖాస్తు చేస్తానన్నాడు. ఆయన జీవితాన్ని గుర్తించిన వారంతా అందులో ఎంత సత్యమున్నదో గ్రహించి ఆనందించారు. ఇందిరాగాంధి భారత ప్రధానియైనప్పుడు ఆమెను గురించి ప్రస్తావిస్తూ 'ఆమెను నేను చిన్నప్పటి నుంచీ ఎరుగుదును. అప్పుడెలా ఉన్నదో ఇప్పుడూ అలాగే ఉన్నది. అన్నారు. ఇలాంటి చలోక్తులెన్నో ఆనందదాయకంగానూ సత్యప్రకటితంగానూ ఉండేవి.

రాజకీయాలలోనూ, సంఘ సంస్కరణలోనూ, పరిపాలన దక్షతలోనూ ఆయన ఘనత ఎంత ఉన్నతమైనదో, సాహిత్యపరంగా కూడా అంత ఉన్నతమైనదని తమిళంలో ఇంగ్లీషులో కూడా ఆయన గొప్ప రచయిత. ఆయన ఇంగ్లీషులో తమిళంలో ఎన్నో కథలు రచించాడు. 'హాట్స్ అండ్ కాటిప్' అని యంగిండియా పత్రికలో 1926 రచించిన కథ నేటికీ నాకు జ్ఞాపకమున్నది. ఆయన రచనలన్నిటిలోనూ మహత్తరమైన రచనలు భారత, రామాయణాలు. ఎంతో సులభ శైలిలో వ్రాయబడిన ఆ గ్రంథాలు ఎన్నో ప్రతులు అర్చులు నాయి. ఎన్నో భాషలలో అనువదింపబడినాయి. వాటిని గురించి ఆయన చెప్పిన మాటలే గొప్పవి. నేను ఎన్నోరంగాలలో కృషి చేశాను. కాని నా జీవితంలో కళా నేను చేసిన మహత్తర సేవ రామాయణ భారత రచనలేనని ఆయన చెప్పుకున్నారు ఆ మాటలలో నున్న సత్యాన్ని నేరే వివరించనక్కర లేదు.

ఆనేక రంగాలలో భారతదేశానికి 70 ఏండు గా అమోఘమైన సేవ చేసి కీర్తిశేషుడైన రాజాజీ భారతీయులలో ఉత్తమ పురుషుడనడాని కేమీ సందేహం లేదు. ఈ శతవార్షిక ఉత్సవ సందర్భంగా ఆయన జీవిత విశేషాలను, సేవలను యువతరం వారికి అందచేయడం మనవిధి.

(అయిపోయింది)

-కొవ్విడి లింగరాజు.

లేఖలు

తిప్పలు

ఆర్యా! నా ఉద్దేశ్యంలో, నిరక్షరాస్యులైనవారు బాలలే అనేక మంది యుండగా, బూడిదలో పోసిన పన్నీరులా, కోట్లాది రూపాయలను చదువు పట్ల ఆసక్తిలేని వయోజనులకు వెచ్చించడం శుద్ధ దండుగ,

ఈ ఉత్తరంలో మా పూరి కేంద్రాన్ని దృష్టిలో పెటుకొని వ్రాస్తున్నాను కాని ప్రతి కేంద్రం ఇదే సమస్యలను ఎదుర్కొంటున్నాయి.

ఈ కేంద్రాలకు పాంత భవనాలు గానీ షెడ్‌లుగానీ లేక పోవడంవల్ల ఈ కేంద్రాల నిర్వాహకులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మా పూరిలో మొదట ఈస్ ఇండియా కంపెనీలో పెటారు. వాళ్ళు వెళ్ళిపోవ్మన్న తరువాత అక్కడనుండి నవభారత్ పాగాకు కంపెనీలోకి మార్చాము. వాళ్ళూ పోవ్మన్న తర్వాత ఇంకొకరి కంపలో పెటాం. వాళ్ళూ పొమ్మంటే, ఇంకెక్కడికో? ఈ లోగా విసుగు చెంది జారుకునే వయోజన విద్యార్థులు ఎంతమందో! మొదటి లోజన వచ్చిన 5 మందికి ఈ లోజన 4 గురు లేరేరు. అధ్యాపకులుగా విద్యార్థులనే నియమిస్తుండడంవలన, ఆ వయోజనులను ఏలా ట్రేస్ చేయాలో తెలియక పోవడంవలన కొంత వారు ఆసక్తి చూపడంలేదు.

బి. ఎ. ప్రసాదు, కె. సి. ఆర్. కాలేజి నందిగామ.

దమనకాండకు అంతంలేదా?

ఆర్యా! బిహార్ రాష్ట్రలో నలందా జిల్లాలోఉన్న కైలా గ్రామంలో భూమికోసం వచ్చిన తగాదాలో ముగ్గురు హరిజనులు దారుణంగా కాల్చబడి, చంపబడినట్లు ఇటీవల ఆంధ్రపత్రిక వార్తను బట్టి తెలుస్తున్నది. డబ్బు, పలుకుబడి ఉన్నవారు జబర్దస్తీగా తుపాకులతో వచ్చి, నిరాయుధులైన పేద వారిని కాల్చి, చంపి, వారి తలలను గూడ, పరదకకోసి తీసికొనివెళ్ళారట. చంపబడ్డవారు ఆ గ్రామ వాకీదారు బాలగోవింద స్వామి, ఆతని కుమారుడు దోమన్ పస్వాన్, దసీఘన్షీ.

భారతదేశంలో యుగయుగాల నుండి ఈ దవుర్భాగ్యం జీవితాలు కన్నీరు ముప్పిరుగానే తెలవారుతున్నాయి. ఈ విశాల భారతావనిలో ప్రతిరోజు ఏదో ఒకచోట పీరిపై పాశవికచర్యలు సాగుతూనే ఉన్నాయి. ఈ ద్వేషానలం ఎప్పుడు చల్లారుతుంది? ఈ దమన కాండకు అంతమెప్పుడో? ప్రభుత్వాలు మారినా, పరిస్థితి మాత్రం మారలేదు. ఎంతమంది హరిజనుల్ని చంపినా, ఎంత మంది హరిజన స్త్రీలను చెరచినా, ఎంతమంది హరిజనులను సజీవంగా దహనంచేసినా, ఎంతమంది హరిజనులను స్తంభాలకు కట్టి వేసి కనీదీరా చితుకగొట్టి, కిరోసిన్‌పోసి, తగులబెట్టి చంపినా ఈ హైందవ నాగరాజు విష జ్వాలలు ఆరడంలేదు. ఇంకా ఎంతమంది హరిజన దవుర్భాగ్యులు ఈ హోలాహలానికి ఆహుతి కానున్నారో! ఇదే కాలం, ధరిత్రి చెప్పవలసిన సమాధానం, త్యాగధనులైన శిబి, దధీచి, కర్ణుడు మొదలైనవారు పుట్టిన దేశమేనా ఇది? ఈ తాడిత పీడితులకొరకు అహర్నిశలు అవిరళ కృషి చేసిన బుద్ధుడు, అంబేద్కర్, గాంధి పుట్టిన దేశమేనా మనది?

"మాదు కన్నీటి గాథ సమస్యయును సేయ., ఆర్ద్ర హృదయంబు గూడ కొంతవసరంబు" అని మహాకవి జాషువాగారు వ్యథిత హృదయంతో అన్నాడు. అస్పృశ్యుల సమస్యల్ని అస్పృశ్యులు, అస్పృశ్యేతరులు ఇరువురు కలిసి పరిష్కరించాలి. అప్పుడు మాత్రమే ఈ ఇరువర్గాల్లో సుహృద్భావం నిర్మదుతుంది. దాన్ని సాధించాలని అందరినీ అవేదనతో కోరుతున్నాను.

ఎం. ఎస్. ఆచార్య ముప్పాళ్ళ.

దోమలు

ఆర్యా, 6—12—78 తేది రాజ్యసభలో కేంద్ర ఆరోగ్యశాఖ సహాయ మంత్రిగారు చేసిన ప్రకటన చదివి విస్మయం చెందాను. ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర ప్రభుత్వం డి. డి. టి. స్ప్రే కార్యక్రమం కొన్ని సంవత్సరాల క్రితమే విస్మరించినటు విని సదరు కార్యక్రమం పునరుద్ధరించమని నేను రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరాను. ఆంధ్రలో డి. డి. టి. స్ప్రే చేయకుండానే డి. డి. టి. కి ఆంధ్రలో సంలేరియా దోమలు ఎదురు తిరుగుచున్నటు రాజ్యసభలో ప్రకటించడం వింతగా వుంది. ఎమ్. బాల సుబ్బారావు, పాదిలి మోటార్ లేబర్ యూనియన్ కరస్పాండెంటు పాదిలి

సైనిక స్కూలు ప్రవేశ పరీక్షలు

ఆర్యా, కోరుకొండ సైనిక స్కూలులో 6 వ తరగతిలో ప్రవేశాన్ని కోరుతున్న విద్యార్థుల గరిష్ఠ వయస్సును 11 ఫుండి 12 సంవత్సరములకు పెంచుట అత్యంత హర్షనీయము. కాని ఒకసారికంటే ప్రవేశ పరీక్షకు ఎక్కువసారు హాజరు కారాదన్న నిబంధనను అలాగే వుంచారు. ఐ. ఎ. ఎస్. లాంటి ప్రవేశ పరీక్షలకు కూడా ఒకటి కంటే ఎక్కువ అవకాశాలు ఇవ్వబడుతున్నాయి. కనిష్ఠ, గరిష్ఠ వయసు తేడా 2 సంవత్సరాలు వున్నందువల నిద్యార్థులకు కనీసం రెండుసారు ప్రవేశ పరీక్షకు హాజరయ్యే అవకాశాన్ని కల్పించ వలసినదిగా సైనిక స్కూలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

అలూరు సుభాష్‌బాబు, కేదారేశ్వరపేట విజయవాడ—3.

తెలుగువాడకం

ఆర్యా, మీ పత్రికలో ఆంధ్ర సభ్యులు రాజ్యసభలో తెలుగు భాషలో మాటాడే పద్ధతి పోయినట్లు కలుగగలదని చూసి సంతోషించినాను.

తెలుగు అధికార భాషగా వ్యాప్తి పొంది స్థిరపడుటకు జరుగు ప్రయత్నములు తృప్తిగ లేవు. దీన్లో క్రమపద్ధతిలో కృషి ప్రభుత్వము, ఇతర సంస్థలు చేయవలసియున్నది.

1. అన్ని విద్యా సంస్థలలోను రికారు (ముఖ్యమైన రిజిష్టరు, సరి ఫికెటు వగైరాలు) తెలుగు భాషలోనే వ్రాయాలి.

2. బ్యాంకులు మరియు కేంద్ర ప్రభుత్వ కార్యాలయములో దొరుకు ప్రతి దరఖాస్తు, ఇతర అచ్చు ఫారములు తెలుగు ఇంగ్లీషులో ఉండాలి.

3. ఆకాశవాణి విదేశ ప్రసారములో హిందీ తర్వాత హెచ్చు ప్రచారములో నున్న తెలుగుకు ఇవ్వాలి. (బి. బి. సి, వి. ఒ. సి, సిలోన్ వగైరా)

4 ఇతర రాష్ట్రాలలో తెలుగువారు హెచ్చుగానుండే ప్రాంతములలో మన దిన పత్రికలు, ఇతర మాస పత్రికలు వగైరాలు విధిగా దొరుకు ఏర్పాటు జరగాలి.

ఈ మధ్య నేను బొంబాయి వెళి చూసినప్పుడు తెలుగు దిన పత్రిక దొరుకలేకపోవుట ఆశ్చర్యము కల్గించినది.

5. ఇతర రాష్ట్రాలలో మద్రాసు, ఢిల్లీ నగరములలో తప్ప మిగిలినచోట వసవారి కార్యక్రమములతో ఏమీ సక్రమముగ తెలియుటలేదు. ఇతోధిక సహకారము, సమన్వయము అవసరము.

6. అంతర్జాతీయ తెలుగు సంస్థ కార్యక్రమములు ఇంకనూ సమర్థవంతముగను, విస్తృతముగను నిర్వహింపబడాలి.

7. ముఖ్యముగ రాజధాని నగరములో తెలుగు వాడకము తృప్తిగలేదు.

బజారులలో బోర్డులు, కార్యాలయములలో నాడే కాగితములు విధిగ తెలుగులో కూడ ఉండాలి.

8. తెలుగు సినిమా చిత్రములు ఇతర రాష్ట్రాలకు విదేశములకు తెలుగువారు హెచ్చుగ ఉన్నచోట) సబ్సిడీలో విగువలి చేయుట.

ఆకెళ సూర్యనారాయన బంటుమిలి (కృష్ణా)

సంస్కృతి అంటే ఏమిటి?

ఆర్యా! డిసెంబరు 25 ఆంధ్ర పత్రికలోనసంఖ్యాకంగా సాంఘిక శ్రేయం కన్న: చేజిక్కిన అవకాశాలు కూడా జారిపోవచ్చును. అధిక వ్యయం జరుగుతుంది.

తుల: వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి.

వృశ్చికం: మీకంటే పెద్దవారు కూడా మీ సహకారాన్ని కోరవలసివస్తుంది. పుణ్యకార్యాలు చేస్తారు.

ధనుస్సు: అన్ని వ్యవహారాలు. అనుకూలంగా ఉంటాయి. రావలసిన డబ్బు అందుతుంది.

మకరం: మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. ప్రయోజనంలేని శ్రమ కలుగుతుంది.

కుంభం: ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.

మీనం: మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది.

-మహేష్.

అరణ్యకాండ

యామిజాల పద్మనాభస్వామి

6 వ సర్గ

సర్వే బ్రాహ్మ్యా శ్రియాజుష్టా
దృఢయోగా ప్రహర్షితా:
శరభంగా శ్రమే రామ
మభిజగ్ముర్మహాతపసః 6

మొత్తమ్మీద ఆ మునులందరూ పామాన్యులు కారు. బ్రహ్మతేజస్సు మూర్తీభవించినటు న్నారు. వడలని యోగమూ, యోగసక్తమైన స్థిరచిత్తమూ కలవారు. అందరూ శరభంగుల ఆశ్రమములో రాముణ్ణి కలుసుకున్నారు.

అభిగమ్యచ ధర్మజ్ఞా
రామం ధర్మవ్యతాల పరం
పూదుః పరమ ధర్మజ్ఞం
ఋషిసంఘా స్సమాహితా: 7

ధర్మజ్ఞులైన మునులందరూ ధర్మజ్ఞుడూ, జగదేకధనుర్ధరుడున్నూ అయిన రాముణ్ణిచూసి ఏ కవాక్కుగా ఇలా గన్నారు.

ఋషి వాక్కు

త్వమిక్ష్వాకు కులస్యాస్య
పృథ్వ్యాశ్చ మహారథ!
ప్రధాన శ్చాసి నాథశ్చ
దేవానాం మఘవానివ 8

రఘువీరా! నీవు ఇక్ష్వాకు వంశీయులలో క్షత్రియులలో అగ్రగణ్యుడవు. దేవతులకు ఇంద్రుడులాగా నీవీ లోకులకు శరణం... యీ భూమికి ముఖ్యంగా చెప్పదగిన ప్రభువు నీవు.

(సశేషం)

చిత్రఫలం

16-1-79 మంగళవారం

జ సం 1900 పుష్య మాసం 26

మేషం: వ్యాపారంలో అదాయం పెరుగుతుంది. పంటాదానికి సౌఖ్య వంతో మీలు లభిస్తాయి.

వృషభం: మీ కార్యక్రమాలు అడాపుడిగా ఉంటాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది.

మిధునం: సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు.

కర్కాటకం: కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్పుకొంటారు.

సింహం: మీ కార్యక్రమాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది.

మనసినిమాలు

సాధారణమైన డాబాలో రాజదర్బారు

(రు.10 బహుమతి పొందిన రచన)

మన సినిమాల్లో హీరోగారి ఇల్లు బయటకు ఒక సాధారణమైన డాబా ఇల్లులాగ కనబడుతుంది. లోపల ఏదైనా ఒక గది చూస్తే — రాజ భవనంలో దర్బారులా కనిపిస్తుంది.

ఇనుగంటి లుచ్చివెంకట్రావు, కాకినాడ

కుమారి వాణిశ్రీ నృత్యప్రదర్శనకు ప్రధాన అతిథిగా విచ్చేసిన డా॥ దిబాకర్ల వేంకటావధాని ఆ అమ్మాయి నృత్య కౌశలాన్ని అభినందిస్తున్న దృశ్యం.

కుమారి వాణిశ్రీ నృత్యప్రదర్శన

కళాభారతి గురుకులం, హైదరాబాదు విద్యార్థిని కుమారి వాణిశ్రీ భరతనాట్య రంగ ప్రవేశము, రవీంద్రభారతిలో, ఆహూతులైన ప్రేక్షకుల సమక్షమునందు జరిగినది. ప్రసిద్ధ నటీమణి, శ్రీమతి సామ్రాజ్యం నమణరావు వద్ద శిష్యరత్నముపా ంది, మంచి పాన భావములతో చక్కగా లయబద్ధమైన నృత్త, నృత్య అభినయములను ప్రదర్శించింది. పద విన్యాసములో, భంగిమలలో శాస్త్రీయమైన పద్ధతిలో నాట్యమాడిన చిన్నారికి మంచి భవిష్యత్తు ఉన్నదని అందరూ ఆశీర్వదించారు.

కాంభోజిరాగ శబ్దము, ధన్యాసిరాగ వర్ణములో తనచేర్చరితనమును వాణిశ్రీమాపినది.

శివ తాండవమును వర్ణించే "నటన మాడినారే" (వసంత రాగం), "బాల గోపాల కృష్ణ" తరంగం (మోహనరాగం), "ఎన్నడె వాణిశ్రీ" (శంకర భరణ) పదము, ఎంతో ముచ్చటగా అభినయముతో ప్రదర్శించారు. కన్నడరాగ తిల్లానా, కదనకుతూహలరాగ "మధుర నగరి"లో జానపదుల ఇతర నృత్యాంశములు.

గురు శ్రీమతి సామ్రాజ్యం నటువాంగం, వహించారు. శ్రీమతి లక్ష్మి సుబ్రహ్మణ్యం (గాత్రం), దేవరా (వేణువు) రాధాకృష్ణ (వయలిన), సత్య నారాయణ (మృదంగం) నృత్య ప్రదర్శనకు సౌరుగులు దిద్దారు.

-వాసు. దత్తాపురం కొరత

మాడారి సమస్య

(ఈ క్రింది "మా పూరి సమస్య" సంపినవా రందరికీ ఒక నెలరోజుల పాటు ఆంధ్రపత్రిక పంపుతాము. సౌకర్యాన్ని బట్టి విజయవాడ — హైదరాబాదు డివిషన్‌లో ఏదో ఒకటి పంపగలము. ఈ సమస్య పోస్టు కార్డుపై పంపిన మా ప్రతి పంపవలయును.)

మాబడిలో 200 మంది చదువుకుంటున్నారు, బడికి భవనం లేదు.

జి. వసంతకుమారి, పి. ఎస్. యు. పి. స్కూలు, దత్తాపురం, జమ్మలమడుగు తాలూకా, (కడప).

పగడంవారి పాలెంలో....

... కరెంటు లేదు.

వి. మల్లికార్జున రావు, పగడంవారి పాలెం, రాంపట్లవారిపాలెం పోస్టు, వయా చెరుకుపల్లి, చేబ్రోలు తాలూకా, (గుంటూరు)

పెద్దవంగర సమస్య

ఇక్కడ జనాభా 8000 దాకా ఉంటుంది. గ్రంథాలయం లేదు.

కె. సత్యయ్య, కేర్ బి. సుధాకర్, పెద్దవంగర, (వరంగల్) 506317.

ఏ ఐ.సి.సి. సమావేశానికై సంతకాల సేకరణ

నాగపూర్, జనవరి 15: ఏ. ఐ. సి. సి. సమావేశాన్ని జరపాలని కోరేందుకు ఏ. ఐ. సి. సి. సభ్యుల సంతకాల సేకరణోద్యమం ప్రారంభమైనదని మహారాష్ట్ర పోలీ పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ డి. టి. రూపావతే చెప్పారు.



"ఆడవాళ్లను నగ్నంగా చూపించడం అయిపోయింది గాపును. ఇక మగవాళ్లను చూపించడం మొదలు పెట్టారు!"

ఇది నారీ దృక్పథం

పిల్లల జాతీయ పథకం

అసలు పిల్లల కంటూ కావలసిన విషయాలు అనవసరీకరిస్తూ, అనవసరమనుకుంటూ భారత దేశం రూపొందించిన పిల్లల జాతీయ పథకం అనండి— నేషనల్ పేట్‌మెంట్ అనండి. — అది స్వతంత్రం వచ్చిన చాలా సంవత్సరాలో — డెబ్బయినాలుగులో కాబోలు ప్రవేశపెట్టడం జరిగింది. అసలు మూడవ సంవత్సర ప్రణాళిక రూపొందేవరకూ పిల్లల పట్ల దేశం తీసుకోవలసిన చర్యల గురించిన ప్రసక్తే లేదు — ప్రభుత్వపరంగా అందులో కూడా దేశాభ్యుదయ ప్రణాళికలతో మొత్తం మూడు కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారు.

నిజానికి ప్రభుత్వం తన బాధ్యత పట్ల కన్ను తెరచి యీ నేషనల్ పేట్‌మెంట్ తెచ్చే కాలానికి స్వాతంత్ర్యం అవతరం — ఒక తరం పెద్దదై పోయింది. దురదృష్టకరమైన యింకో విషయం ఏమిటో తెలుసా! అన్ని రకాల ప్రణాళికలలాగా పథకాలలాగేనే ఇదో పెద్ద సంకల్పం! ప్రాజెక్టులు, పరీక్షల పథకాలు, లెక్కలు మొదలైన వాటిని తెలిపి ప్రదర్శన కోసం గుప్పించే ఫొటోలు పెంపొందించేదిగానే వుంది గాని, కనీసం దీన్లో నైనా ఒకే పద్ధతి అంటూ అయిన మార్గం— అవాంఛిత సంతతి పెరుగనీయని, మార్గం గాని, పోనీ దేశ జనాభాలో సూటికి నలభై ఇద్దరు పదహారేళ్లలోపుగా వున్న జనాభా యేనని, వాళ్ళు ఏదో విధంగా దేశపురోభివృద్ధి పథకాలలోకి చొరబడే దారి చూపించేకార్యక్రమాలు రూపొందించవలసిన మహత్తర బాధ్యతగాని, ఎక్కడా కనబడటం లేదు. అందుచేతనే మూడవ పంచవర్ష ప్రణాళిక రూపొందించేదాకా పిల్లల శాశ్వతంగా అధారభూతులైన సెక్షన్‌గానే చూడడం జరిగింది. ఇప్పటికీ ఈ దృక్పథంలో మార్పు వచ్చినట్లు కనబడదు.

నిజానికి శిశు సంక్షేమం— మామూలు సంక్షేమ కార్యకలాపాలలో ఒక భాగంగా చూడడం అర్థం లేదు. సంక్షేమ కార్యకలాపాలన్నీ ఆర్థిక మాత్ర

గంటల పంచాంగం

1979 జనవరి 16 మంగళవారం
శ్రీశార్వరి యుక్త పౌష శు. పంచమి పుష్య బహుళ తదియ రా. 8—30, మఘ పూర్తి, వర్జ్యం సా. 5—97 ల 6—55 కు.

1979 జనవరి 17 బుధవారం బహుళ చవితి రా. 11—07, పూ. ఫ. పూర్తి, వర్జ్యం మ. 3—40 ల 5—28 కు.

కీ॥శే॥ కంచుపాడ్
సంపాదకుడు
(1938 - 1972)

ఆంధ్రపత్రిక

ఒడిశాయువి ప్రజానీకంచిన
సరసర యుద్ధప్రియులు తమసంబంధులకుంద
నారంతు నని చేయుటనికి
పలాయనము పరమధర్మపథమును శెల్లిస్,
(మహాభారతము)

శ్రీశార్వరి యుక్త పౌష పం. పుష్య బహుళ తదియ
మంగళవారం

ఇరాన్ భవితవ్యం

ఇరాన్‌లో సైనిక పాలన అంతరించి శ్రీ షాపూర్ భక్తియార్ ప్రధాన మంత్రిగా పౌర ప్రభుత్వం ఏర్పాటయినా, అక్కడ పరిస్థితులు కుదుటపడుతున్న జాడ కనిపించడం లేదు. ఇదివరకులాగా విశేష పౌరసమ్మతితోకూడిన దౌర్జన్య సంఘటనలు అంతగా లేకపోయినా, పౌర వ్యతిరేక ప్రదర్శనలు జరుగుతూనే ఉన్నాయి. తమ ప్రభుత్వానికి పార్లమెంటు ఆమోదం లభించి, షా దేశం విడిచిపోయిన తర్వాత, దేశంలో ప్రశాంతి ఏర్పడగలదని మాతన ప్రధాని శ్రీ భక్తియార్ ఆశిస్తున్నారు. కాని ఆ ఆశ ఎంతవరకు నెరవేరగలదో చెప్పడం కష్టం. షా కు విధేయంగా ఉన్న పార్లమెంటు, షాచే నియమింపబడిన ప్రభుత్వాన్ని ఆమోదించడం ఏమంత కష్టం గాకపోవచ్చు. కాని పార్లమెంటు ఆమోదాన్ని ప్రజలు ఎంత వరకు శిరసావహిస్తారనేదే ప్రశ్న. ప్రజలలో అత్యధిక సంఖ్యాకులు ఆయితుల్లా ఖోమానీ నాయకత్వాన్నే కాంక్షిస్తున్నట్లు కనిపిస్తోంది. 'షా నశించాలి, ఖోమానీ వర్ధిల్లాలి' అంటూ ఎక్కడ చూచినా ప్రదర్శకులు చేస్తున్న నినాదాలనుబట్టి పరిస్థితి ఏమిటో కొంత అర్థం చేసుకోవచ్చు. ఖోమానీ పియా మత వర్గం ప్రధాన నాయకుడు కూడా గనుక, ఇరాన్‌లో ఇప్పటి సంక్షోభానికి ముఖ్య కారకులయిన పియా వర్గీయుల అనుకూల్యం భక్తియార్‌కు లభించడం కష్టమనే అనుకోవచ్చు. ఇరాన్ సైన్యం విషయంలో కొంతవరకు షాకు అండగా నిలిచినా, షా దేశం విడిచి వెళ్ళిన తర్వాత నూతన ప్రభుత్వానికి సైన్యం విధేయంగా ఉండక పోవచ్చని, తిరుగుబాటు ద్వారా అధికారాన్ని హస్తగతం చేసుకోడానికి ప్రయత్నించవచ్చునని పలువురు శంకిస్తూనే ఉన్నారు. పూర్వాపరాలు బాగా తెలిసిన అమెరికాయే ఇట్లా శంకిస్తున్నదంటే ఇందులో కొంత నిజం ఉండకపోదనే అనిపిస్తుంది.

కనుకనే భక్తియార్ ప్రభుత్వం అర్ధంతరపు ఏర్పాటు మాత్రమే నని, ముందు ముందు పరిణామాలు మరో విధంగా మారవచ్చునని విషయజ్ఞులైనవారు భావించడం జరుగుతోంది. షా దేశం విడిచిపోవాలనడంతో ప్రారంభమైన ఉద్యమకారుల కోర్కె షాను అరెస్టుచేసి విచారణకు నిలపాలని, అంతేగాక ఇరాన్ ముస్లిం రిపబ్లిక్‌గా అవతరించడం అవసరమనేటంతవరకు వెళ్ళింది. షా చేనామినేట్ చేయబడిన భక్తియార్ ప్రభుత్వం ఈ కోర్కెలకు తల ఒగ్గడమన్నది అసంభవం. ఉద్యమం మళ్ళీ తీవ్రమయ్యే పక్షంలో సైన్యం అండతో అణచడానికి ప్రయత్నించడమో, లేక అధికారాన్ని త్యజించి వైదొలగడమో తప్ప ఆయనకు గత్యంతరం ఉండదు. ఇందులో ఏది జరిగినా తిరిగి సైనికాధిపత్యం తప్పదు.

అయితే ఇరాన్ వ్యవహారంలో ముఖ్యంగా సైన్యంలో పలుకుబడి గలిగినట్లు చెప్పబడుతున్న అమెరికా కొంత చొరవ తీసుకుంటే పరిస్థితి మరో రకంగా ఉండే అవకాశం లేకపోలేదు. షా ప్రవాస జీవితానికి అమెరికా అంగీకరించింది. తిరుగుబాటు చెయ్యవద్దని సైన్యానికి సలహా ఇచ్చింది. ఇప్పుడిప్పుడు ఖోమానే వర్గంలో కూడా సంబంధం పెట్టుకునే సూచనలు కూడా కనిపిస్తున్నాయి. తాను మార్కిస్టును కానని, అమెరికా అంటే ద్వేషం లేదని ఖోమానీ కూడా అంటున్నారు కనుక పరిస్థితిని అర్థం చేసుకుని, ఆయనపట్ల అమెరికా అనుకూలంగా మారినా ఆశ్చర్యం లేదు.

ఏమయినా ప్రస్తుతానికి అంతా అనిశ్చితంగా ఉన్నట్లుంది. షా నిష్క్రమణతో రాజీ పడతారా? లేక రాజ్యాధికారంకోసం మళ్ళీ పోరాటాన్ని తీవ్రం చేస్తారా? ఇందులో బయటివారి ప్రమేయం ఎంత ఉంటుందనన్నది తెలిస్తేగాని ఇరాన్ భవిష్యత్తు ఏమవుతుందో ఊహించలేము.

ఆంధ్రమహిళాసభ సేవలు: కేంద్ర ఆరికమంత్రి ప్రశంస

హైదరాబాదు, జనవరి 15: కమిటీ ప్రతినిధి స్వయంగా వచ్చి ఆంధ్ర మహిళాసభ ఆవరణలో మాతో అందజేస్తారని వెల డించారు.

భారతీయ వైద్య పరిశోధనా మండలి డైరెక్టరు జనరల్ శ్రీ పి. గోపాలన్ ఆరోగ్య సేవలు గ్రామీణ ప్రాంతాలకు లభించేలా చూడడమే ఈనాడు ఒక పెద్ద సవాలు అన్నారు. అధ్యక్షత వహించిన గవర్నరు శ్రీ అబ్రహాం మాటాడుతూ మహిళాసభ విజయాలను మెచ్చుకున్నారు. స్వచ్ఛంధ సేవలు, ఎంత శక్తివంతమయినవో ఈ సంస్థ నిరూపించ గలిగిందన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి, శ్రీమతి దుర్గాబాయి రచించిన పుస్తకం ఆవిష్కరించారు. ప్రారంభంలో శ్రీమతి దుర్గాబాయి స్వాగత మిచ్చారు.

11మంది ఇం.కాం. కార్యకర్తల అరెస్టు

చండీగడ్, జనవరి 15: పంజాబ్ మాజీ మంత్రి శ్రీ ప్యారాలాల్ ధనోలియా నాయకత్వాన 11 మంది ఇందిరా కాంగ్రెస్ కార్యకర్తలు పంజాబ్ రాజభవన్ ఎదుట అరెస్టు అయినారు.

రాష్ట్ర ప్రభుత్వం పౌర స్వాతంత్ర్యాలను అణచివేస్తున్నందుకు ప్రారంభించిన ఆందోళన పంజాబ్‌లో ఉధృతంగా సాగుతోంది. అరెస్టు అయినారు.

రాజాజీ-కొన్ని జ్ఞాపకాలు

(గత సంచిక తరువాయి)

4

శ్రీ రాజాజీతో ఏ కొంచెంసేపు మాటాడినా ఆ పండితుల ఎంతో విజ్ఞాన దాయకమని చెప్పక తప్పదు. ఆయనతో పాటు జైళ్ళలో పన్నిహితంగా కాలక్షేపం చేసిన భాగ్యం కలవారందరూ ఆ అనుభవాన్ని పొందేరు. 1941 సం. రంలో ఒక ఏడాది పాటు ఆయనతో తిరుచునాపల్లి జైలులో నున్న వారందరికీ ఆయన ఎంతో ఆప్తులైవారు. ఆ జైలు నొక విశ్వవిద్యాలయంగా చేసిన వారిలో ప్రముఖుడు రాజాజీ. ఆయన దగ్గర రామాయణం చదువుతుండేగోష్ఠిలో కూర్చుంటే వాల్మీకి పూహకందని విశేషాలు కూడా గోచరమవు అయినవి. షేక్స్పియరు నాటకాలను ఆయన పాటం చెపుతుంటే ఎంతో ఆనందదాయకంగా ఉండేది. భగవద్గీత, భారతం మొదలైన మహత్తర సాహిత్యాన్ని ఆయన విపులీకరిస్తుంటే అరటిపండు వలిచి పెట్టినంత సులువుగా ఉండేది. సాంస్కృతిక కాలక్షేపమేకాకుండా అందరితో ఎంతో కులాసాగా కాలక్షేపం చేసేవాడు. కొత్తగా జైలుకొచ్చిన ప్రముఖులైన వారు బెంగపడకుండా సేకల మీటక్కులు కూడా చేసి చూపిస్తుండేవాడు. క్రమశిక్షణ తప్పకుండా అందరితో పాటు భోజన సహపారాది వంక్తులలో పాల్గొనేవాడు.

వ్యక్తులను వారి సామర్థ్యాలను, బలహీనతలను కొలవి వర్ణించడంలో రాజాజీ చాలా సున్నితాన్ని ప్రదర్శించేవాడు. రాజకీయ జీవితంలో పని చేస్తుండిన ఒక యువతి ఎప్పుడూ తనకేదో జబ్బున్నదని అసమర్థతతో బాధ పడుతుండేది. ఒక సారి ఆమెను గురించి చెపుతూ, 'ఆమెకేమీ జబ్బు లేదు పెళ్ళి చేసుకోక బాధ పడుతోంది' అన్నాడు. కొద్ది రోజులతామె పెళ్ళి చేసుకుని ఏ జబ్బూ లేకుండా పోయింది.

మరొక ధనికుడైన శాసన సభ్యుని గురించి ప్రస్తావిస్తూ 'అల్పాటుకొడ్డి' ఆయన తన దగ్గర డపేదారు పదవికి కూడా తానే దరఖాస్తు చేస్తానన్నాడు. ఆయన జీవితాన్ని గుర్తించిన వారంతా అందులో ఎంత సత్యమున్నదో గ్రహించి ఆనందించారు. ఇందిరాగాంధి భారత ప్రధానియైనప్పుడు ఆమెను గురించి ప్రస్తావిస్తూ 'ఆమెను నేను చిన్నప్పటి నుంచీ ఎరుగుదును. అప్పుడెలా ఉన్నదో ఇప్పుడూ అలాగే ఉన్నది. అన్నారు. ఇలాంటి చలోక్తులెన్నో ఆనంద దాయకంగానూ సత్యప్రకటితంగానూ ఉండేవి.

రాజకీయాలలోనూ, సంఘ సంస్కరణలోనూ, పరిపాలన దక్షతలోనూ ఆయన మనత ఎంత ఉన్నతమైనదో, సాహిత్య సేవలో కూడా అంత ఉన్నతమైనదని తమిళంలో ఇంగ్లీషులో కూడా ఆయన గొప్ప రచయిత. ఆయన ఇంగ్లీషులో తమిళంలో ఎన్నో కథలు రచించాడు. 'హాట్స్ అండ్ కాటన్' అని యంగ్‌ఇండియా పత్రికలో 1926 రచించిన కథ నేటికీ నాకు జ్ఞాపకమున్నది. ఆయన రచనలన్నిటిలోనూ మహత్తరమైన రచనలు భారత, రామాయణాలు. ఎంతో మలభ శైలిలో వ్రాయబడిన ఆ గ్రంథాలు ఎన్నో ప్రతులు ఖర్చయినాయి. ఎన్నో భాషలలో అనువదించబడినాయి. వాటిని గురించి ఆయన చెప్పిన మాటలే గొప్పవి. నేను ఎన్నోరంగాలలో కృషి చేశాను. కాని నా జీవితంలో కలా నేను చేసిన మహత్తర సేవ రామాయణ భారత రచనలేనని ఆయన చెప్పుకున్నారు ఆ మాటలలో నున్న సత్యాన్ని వేరే వివరించవక్కర లేదు.

అనేక రంగాలలో భారతదేశానికి 70 ఏండ్లుగా అమోఘమైన సేవ చేసి కీర్తిశేషుడైన రాజాజీ భారతీయులలో ఉత్తమ పురుషుడనడాని కేమీ సందేహం లేదు. ఈ శతవార్షిక ఉత్సవ సందర్భంగా ఆయన జీవిత విశేషాలను, సేవలను యువతరం వారికి అందచేయడం వంతవిధి.

(అయిపోయింది)

—కొవ్విడి లింగరాజు.

లేఖలు

తిప్పలు

ఆర్యా! నా ఉద్దేశ్యంలో, నిరక్షరాస్యులైనవారు బాలలే అనేక మంది యుండగా, బూడిదలో పోసిన పన్నీరులా, కోట్లాది రూపాయలను చదువు పట్ల ఆసక్తిలేని వయోజనులకు వెచ్చించడం శుద్ధ దండుగ,

ఈ ఉత్తరంలో మా వూరి కేంద్రాన్ని దృష్టిలో పెటుకొని వ్రాస్తున్నాను కాని ప్రతి కేంద్రం ఇవే సమస్యలను ఎదుర్కొంటున్నాయి.

ఈ కేంద్రాలకు సొంత భవనాలు గానీ షెడ్‌లుగానీ లేక పోవడంవల్ల ఈ కేంద్రాల నిర్వాహకులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మా వూరిలో మొదట ఊన్ ఇండియా కంపెనీలో పెటారు. వాళ్ళు వెళ్ళిపోవమన్న తరువాత అక్కడనుండి నవభారత్ సాగుకంపెనీలోకి మార్చాము. వాళ్ళూ పొమ్మన్న తర్వాత ఇంకొకరి కొంపలో పెటాం. వాళ్ళూ పొమ్మంటే, ఇంకెక్కడికో? ఈ లోగా విసుగు చెంది జారుకునే వయోజన విద్యార్థులు ఎంతమందో! మొదటి రోజున వచ్చిన 5 మందికి ఈ రోజున 4 గురు లేరేరు. అధ్యాపకులుగా విద్యార్థులనే నియమిస్తుండడంవలన, ఆ వయోజనులను ఏలా ట్రీట్ చేయాలో తెలియక పోవడంవలన కొంత వారు ఆసక్తి చూపడంలేదు.

బి. ఎ. ప్రసాదు, కె. వి. ఆర్. కాలేజి నందిగామ.

దమనకాండకు అంతంలేదా?

ఆర్యా! బిహార్ రాష్ట్రంలో నలందా జిల్లాలోఉన్న కైలా గ్రామంలో భూమికోసం వచ్చిన తగాదాలో కుమ్మర్లు హరిజనులు దారుణంగా కాల్చబడి, చంపబడినట్లు ఇటీవల ఆంధ్రపత్రిక వార్తను బట్టి తెలుస్తున్నది. డబ్బు, పలుకుబడి ఉన్నవారు జబర్దస్తీగా తుపాకులతో వచ్చి, నిరాయుధులైన పేద వారిని కాల్చి, చంపి, వారి తలలను గూడ, పరపరకోసి తీసికొనివెళ్లారట. చంపబడ్డవారు ఆ గ్రామ హరిజనులు బాలగోవిందస్వామి, ఆతని కుమారుడు థోమస్ పస్వాన్, ధనీమన్షి.

భారతదేశంలో యుగయుగాల నుండి ఈ దవుర్భాగ్యుల జీవితాలు కన్నీరు మున్నీరుగానే తెలవారుతున్నాయి. ఈ విశాల భారతావనిలో ప్రతిరోజు ఏదో ఒకచోట వీరిపై పాశవికచర్యలు సాగుతూనే ఉన్నాయి. ఈ ద్వేషానలం ఎప్పుడు చల్లారుతుందో? ఈ దమనకాండకు అంతమెప్పుడో? ప్రభుత్వాలు మారినా, పరిస్థితి మాత్రం మారలేదు. ఎంతమంది హరిజనుల్ని వంపినా, ఎంతమంది హరిజన స్త్రీలను చెరచినా, ఎంతమంది హరిజనులను పశువులా దహనంచేసినా, ఎంతమంది హరిజనులను స్తంభాలకు కట్టివేసి కసిదీరా చితుకగొట్టి, కిరోసిన్‌పోసి, తగులబెట్టి చంపినా ఈ హైందవ నాగరాజు విషజ్వాలలు ఆరడంలేదు. ఇంకా ఎంతమంది హరిజన దవుర్భాగ్యులు ఈ హోలాహలానికి ఆహుతి కావన్నారో! ఇదే కాలం, ధరిత్రి చెప్పవలసిన సమాధానం, త్యాగధనులైన శిబి, దధీచి, కర్ణుడు మొదలైనవారు పుటిన దేశమేనా ఇది? ఈ తాడిత పీడితులుకొరకు అహర్నిశలు అలిరళ కృషి చేసిన బుద్ధుడు, అంబేద్కర్, గాంధి పుటిన దేశమేనా మనది?

"మాదు కన్నీటి గాథ సమస్తయును నేయు., ఆర్ద్ర హృదయంబు గూడ కొంతసరంబు" అని నుహూకని జాషువా గారు వ్యథిత హృదయంతో అన్నాడు. అప్పృశ్యుల్ల సమస్యల్ని అప్పృశ్యులు, అప్పృశ్యేతరులు ఇరువురు కలసి పరిష్కరించాలి. అప్పుడు సూత్రమే ఈ ఇరువర్గాల్లో సుహృద్భావం ఏర్పడుతుంది. దాన్ని సాధించాలని అందరినీ ఆవేదనతో కోరుతున్నాను.

ఎం. ఎస్. ఆచార్య ముప్పిట్ట.

దోమలు

ఆర్యా, 6—12—78 తేది రాజ్యసభలో కేంద్ర ఆరోగ్యశాఖ సహాయ మంత్రిగారు చేసిన ప్రకటన చదివి విస్మయం చెందాను. ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర ప్రభుత్వం డి. డి. టి. స్ప్రే కార్యక్రమం కొన్ని సంవత్సరాల క్రితమే విస్మరించినటు వినే సదరు కార్యక్రమం పునరుద్ధరించమని నేను రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరాను. ఆంధ్రలో డి. డి. టి. స్ప్రే చేయకుండానే డి. డి. టి. కి ఆంధ్రలో మలేరియా దోమలు ఎదురు తిరుగుచున్నటు రాజ్యసభలో ప్రకటించడం వింతగా వుంది. ఎమ్. బాల సుబ్బారావు, పాదిరి మోటార్ లేబర్ యూనియన్ కరస్పాండెంటు పాదిరి

సైనికస్కూలు ప్రవేశ పరీక్షలు

ఆర్యా, కోరుకొండ సైనిక స్కూలులో 6 వ తరగతిలో ప్రవేశాన్ని కోరుతున్న విద్యార్థుల గరిష్ఠ వయస్సును 11 నుండి 12 సంవత్సరములకు పెంచుట అత్యంత హర్షనీయము. కాని ఒకసారికంటే ప్రవేశ పరీక్షకు ఎక్కువసారు హాజరు కారాదన్న నిబంధనను అలాగే వుంచారు. ఐ. ఎ. ఎస్. లాంటి ప్రవేశ పరీక్షలకు కూడా ఒకటి కంటే ఎక్కువ అవకాశాలు ఇవ్వబడుతున్నాయి. కనిష్ఠ, గరిష్ఠ వయసు తేడా 2 సంవత్సరాలు వున్నందువల విద్యార్థులకు కనీసం రెండుసారు ప్రవేశ పరీక్షకు హాజరయ్యే అవకాశాన్ని కల్పించవలసినదిగా సైనిక స్కూలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

అలూరు సుభాస్‌బాబు, కేదారేశ్వరపేట విజయవాడ—3.

తెలుగువాడకం

ఆర్యా, మీ పత్రికలో ఆంధ్ర సభ్యులు రాజ్యసభలో తెలుగు భాషలో మాటాడే సదుపాయము కలుగగలదని చూసి సంతోషించినాను.

తెలుగు అధికార భాషగా వ్యాప్తి కాంది స్థిరపడుటకు జరుగు ప్రయత్నములు తృప్తిగ లేవు. దీర్ఘకాల క్రమపద్ధతిలో కృషి ప్రభుత్వము, ఇతర సంస్థలు చేయవలసియున్నది.

1. అన్ని విద్యా సంస్థలలోను రికారు (ముఖ్యమైన రిజిష్టరు, సరి ఫికెటు వగైరాలు) తెలుగు భాషలోనే వ్రాయాలి.

2. బ్యాంకులు సురియు కేంద్ర ప్రభుత్వ కార్యాలయములో దొరుకు ప్రతి దరఖాస్తు, ఇతర అచ్చు ఫారములు తెలుగు ఇంగ్లీషులో ఉండాలి.

3. ఆకాశవాణి విదేశ ప్రసారములో హిందీ తర్వాత హెచ్చు ప్రచారములో నున్న తెలుగుకు ఇవ్వాలి. (బి. బి. సి, వి. ఒ. సి, సిలోన్ వగైరా)

4 ఇతర రాష్ట్రాలలో తెలుగువారు హెచ్చుగానుండే ప్రాంతములలో మనదిన పత్రికలు, ఇతర మాస పత్రికలు వగైరాలు విధిగా దొరుకు ఏర్పాటు జరగాలి.

ఈ మధ్య నేను బొంబాయి వెళి చూసినప్పుడు తెలుగు దినపత్రిక దొరుకక పోవుట ఆశ్చర్యము కల్గించినది.

5. ఇతర రాష్ట్రాలలో మద్రాసు, ఢిల్లీ నగరములలో తప్ప మిగిలినచోట మనవారి కార్యక్రమములు ఏమీ సక్రమముగ తెలియుటలేదు. ఇతోధిక సహకారము, సమన్వయము అవసరము.

6. అంతర్జాతీయ తెలుగు సంస్థ కార్యక్రమములు ఇంకనూ సమర్థవంతముగను, విస్తృతముగను నిర్వహింపబడాలి.

7. ముఖ్యముగ రాజధాని నగరములో తెలుగు వాడకము తృప్తిగలేదు.

బజారులలో బోర్డులు, కార్యాలయములలో వాడే కాగితములు విధిగ తెలుగులో కూడ ఉండాలి.

8. తెలుగు సినిమా చిత్రములు ఇతర రాష్ట్రాలకు విదేశములకు తెలుగువారు హెచ్చుగ ఉన్నచోట) సబ్సిడీలో విడుదల చేయుట.

ఆకెళ సూర్యనారాయణ బంటుమిలి (కృష్ణా)

సంస్కృతి అంటే ఏమిటి?

ఆర్యా! డిసెంబరు 25 ఆంధ్ర పత్రికలోనసంఖ్యాకంగా సాంఘిక శీర్షికలో "సంస్కృతి అంటే ఏమిటి? అనే ప్రశ్నార్థకంతో సమాధానాన్ని లేఖని పూర్తిచేసినారు అది నచివిన మీదట నేనిది వ్రాయాలను భావ ప్రేరణచేయిది (వ్రాయాలనిపించింది!

"సంస్కృతి" అనే పదంలోనే సం—చక్కగా, కృతి చేయబడునది అను అర్థం (స్పష్టపడుగు—సకల జనాదరణీయమైన నడతే చక్కని సంస్కృతి పదుగురాడుమాట పాటియై దరజెల్లు... అను వాల్మీకి గాక గీతాచార్యుని మహావాక్యం.

క. ధరణి చక్రము నర్తిలు
తెరగున ధర్మంగబు దీర్చు
ఒరుగక నిరతం
బరుగిడుచు దేహ సుఖముల
'దారయంగ'నువాడ 'దోషదూరుడు పార్థా!

(కర్మ...స్వ. ధ. లే) అను వాక్యంలో సంఘ ధర్మము నసుసరించక ద్రోహిగా వర్తిలువాడుసంస్కృతిగలవాడుగాడుగావాని దంతా అవక్రతియె! "అత్తమీది కోపం దుత్తమీద" ప్రయోగించినటుల సర్వ జనామోదమైన జాతీయ చిహ్నములను నడివీధిలో తగులవేయడం. సమాజ ఆస్తిని విధ్వంసం చేయడంవలన ఆ తోటు తీర్చడంలోని భారం జాతిపైనుండదా? అది గుర్తించనివాడు సంస్కృతి గలవాడుగాడు అనాగరికుడు!... అట్టివారిని అడువు బెట్టుటలో ప్రజా ప్రభుత్వం శక్తిదండంతో శాసించి వారిని శిక్షించడంలో దోషం రానేరాదు! అధికారం అర్హత మాకు లేన్సు అని భస్మాసుర హస్తం పెట్టబోయిన...వారే మేలు దారి పట్టబోగలరు.. తన స్వార్థమునకు తన పరిధివారి శ్రేయమునకై...అమాయకులపై సమ్మోహనాస్త్రంవేసి తమ వారిగా వెంబడించుకొని, దారిలో తటస్థపడి! అస్త్రాలను హరించడం బరులమానప్రాణాలను తమ యుద్యమాలకు బలి పశువులుగా గొనడం ఇది సంస్కృతి కాదు.... అపకృతి...

గాధీరాజు, తెలుగు పండిత్ శ్రీ విద్యా ప్రకాశానంద పాఠశాల 4—11—6 హన్మాన్‌మందిరం మహబూబ్‌గాబు నగరం 509001.

మనసినిమాలు

సాధారణమైన డాబాలో రాజదర్బారు (రు.10 బహుమతి పొందిన రచన)

మన సినిమాల్లో హీరోగారి ఇల్లు బయటకు ఒక సాధారణమైన డాబా ఇల్లులాగ కనబడుతుంది. లోపల ఏదైనా ఒక గది చూస్తే — రాజ భవనంలో దర్బారులా కనిపిస్తుంది.

ఇటుగంటి బుచ్చి వెంకట్రావు, కాకినాడ

కుమారి వాణిశ్రీ నృత్యప్రదర్శనకు ప్రధాన అతిథిగా విచ్చేసిన డా॥ దివాకర్ల వేంకటావధాని ఆ అమ్మాయి నృత్య కౌశలాన్ని అభినందిస్తున్న దృశ్యం.

కుమారి వాణిశ్రీ నృత్యప్రదర్శన

కళాభారతి గురుకులం, హైదరాబాదు విద్యార్థిని కుమారి వాణిశ్రీ భరతనాట్య రంగప్రవేశము, రవీంద్రభారతిలో, అభిమానులైన ప్రేక్షకుల సమక్షములో జరిగినది. ప్రసిద్ధ నటీమణి, శ్రీమతి సామ్రాజ్యం రమణరావు పద్మ శ్యోత్సవముస్థాంది, మంచి నవ భావములతో చక్కగా లయబద్ధమైన నృత్త, నృత్య అభినయములను ప్రదర్శించింది. పద విన్యాసములో, భంగిమలలో శాస్త్రీయమైన పద్ధతిలో నాట్యమాడిన చిన్నారికి మంచి భవిష్యత్తు ఉన్నదని అందరూ ఆశీర్వదించారు.

కాంభోజిరాగ తిల్లాము, ధన్యాసిరాగ వర్ణములో తనవేర్పరితనమును వాణిశ్రీచూపినది.

శివ తాండవమును వర్ణించే "నటన మాడినారే" (వసంత రాగం), "బాల గోపాల కృష్ణ" తరంగం (మోహనరాగం), "ఎవ్వడే వాడెవ్వడే" (శంకర భరణ) పదము, ఎంతో ముచ్చటగా అభినయములతో ప్రదర్శించారు. కర్పూరరాగ తిల్లానా, కపాడ్‌రాగ కీర్తన "మధుర నగరి"లో జానపదులు ఇతర ముఖ్యాంశములు.

గురు శ్రీమతి సామ్రాజ్యం నటువాంగం, మహింతారు. శ్రీమతి లక్ష్మి సుబ్రహ్మణ్యం (గాత్రం), దేవరా (వేణువు) రాధాకృష్ణ (వయోలిను), సత్య నారాయణ (మృదంగం) నృత్య ప్రదర్శనకు మెరుగులు దిద్దారు.

—వాసు. దత్తాపురం కొరత

మాడారిసమస్య

(ఈ క్రింది "మా వూరి సమస్య" పంపినవా రందరికీ ఒక నెలరోజుల పాటు అంధ్రపత్రిక పంపుతాము. శీకర్యాన్ని బట్టి విజయవాడ — హైదరాబాదు ఎడిషన్‌లలో ఏదో ఒకటి పంపగలము. ఈ సమస్య పోస్టు కార్డుల పంపవలసినదే తప్ప ప్రచురించ పంపవలయునను.)

మాడారిలో 200 మంది పదువు కుంటున్నారు, ఐడిక్ భవనం లేదు.

జి. వసంతకుమారి, పి. ఎస్. యు. పి. స్కూలు, దత్తాపురం, జమ్మలమడుగు తాలూకా, (కడప).

పగడంవారి పాలెంలో....

... కరెంటు లేదు.

వి. మల్లికార్జున రావు, పగడంవారి పాలెం, రాంభట్లవారిపాలెం పోస్టు, వయా చెరుకుపల్లి, రేపల్లె తాలూకా, (గుంటూరు)

పెద్దపంగర సమస్య

ఇక్కడ జనాభా 8000 దాకా ఉంటుంది. (గ్రంథాలయం లేదు.

కె. సత్యయ్య, కేర్ బి. సుధాకర్, పెద్దపంగర, (వరంగల్) 506317.

ఏ ఐ.సి.సి. సమావేశానికై సంతకాల సేకరణ

నాగపూర్, జనవరి 15: ఏ. ఐ. సి. సి. సమావేశాన్ని జరపాలని కోరేందుకు ఏ. ఐ. సి. సి. సభ్యుల సంతకాల సేకరణోద్యమం ప్రారంభమైనదని మహారాష్ట్ర పోలీ పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ డి. టి. రూపావతే చెప్పారు.

ఇది నారీ దృక్పథం

పిల్లల జాతీయ పథకం

అసలు పిల్లల కంటూ కానలసిన విషయా అనుసమీకరిస్తూ, అవసరాలనుగుర్తిస్తూ భారత దేశం రూపొందించిన పిల్లల జాతీయ పథకం అనండి— నేషనల్ సెట్‌మెంట్ అనండి. —అది స్వతంత్రం వచ్చిన చాలా సంవత్సరాలో — డెబ్బయినాల్గులో కాబోలు ప్రవేశపెట్ట డం జరిగింది. అపలు మూడవ సంవత్సర ప్రణాళిక రూపాందేవరకూ పిల్లల పట్ల దేశం తీసుకోవలసిన చర్యల గురించిన ప్రసక్తే లేదు — ప్రభుత్వపరంగా అందులో కూడా దేశాభ్యుదయ ప్రణాళికలలో మొత్తం మూడు కోట్ల రూపాయల మాత్రమే కేటాయించారు.

నిజానికి ప్రభుత్వం తన బాధ్యత పట్ల కన్ను తెరచి యీ నేషనల్ సెట్‌మెంట్ తెచ్చే కాలానికి స్వాతంత్ర్యం అనంతరం — ఒక తరం పెద్దదై పోయింది. దురదృష్టకరమైన యింకో విషయం ఏమిటో తెలుసా! అన్ని రకాల ప్రణాళికలలాగా పథకాలలాగేనే ఇదో పెద్ద సంకల్పం! ప్రాజెక్టులు, పరీక్షల పథకాలు, లెక్కలు మొదలైన వాటిని తెలిపి ప్రదర్శన కోసం గుప్పించే చాన్సులు పెంపొందించేదిగానే వుంది గాని, కనీసం దీల్లో నైనా ఒకే పనకడ్ ఇండీఅయిన మార్గం— అవాంఛిత సంతతి పెరగనీయని, మార్గం గాని, పనీ దేశ జనాభాలో నూటికి సంలెజ్ఞ ఇద్దరు పదహారేళ్ళలోపుగా వున్న జనాభాయేనని, వాళ్ళు ఏదో విధంగా దేశపులోభివృద్ధి పథకాలలోకి చొరబడే దారి చూపించేకార్యక్రమాలు రూపొందించవలసిన మహత్తర బాధ్యతగానీ, ఎక్కడా కనబడటం లేదు. అందుచేతనే మూడవ పంచవర్ష ప్రణాళిక రూపొందించేదాకా పిల్లలు శాశ్వతంగా ఆధారభూతులైన సెక్షన్‌గానే చూడడం జరిగింది. ఇప్పటికీ ఈ దృక్పథంలో మార్పు వచ్చినట్లు కనబడదు.

నిజానికి శిశు సంక్షేమం— పనామూలు సంక్షేమ కార్యకలాపాలలో ఒక భాగంగా చూడడం అర్థం లేదు. సంక్షేమ కార్యకలాపాలన్నీ ఆర్థిక సూత్రాల ఆధారంగా రూపొందించబడి పని చేస్తూ వుంటాయి. అంటే ఇది ఒక్క విద్యా విధానానికే పరిమితం కాకూడదు. అలాగే ఆరోగ్యం, సంరక్షణా మాత్రమే కాదు. ఈ పథకాల ఫలితం గా— కష్టించి పని చేసే అత్మవిశ్వాసంతో తొవిగినలాడే, నైతిక రాజకీయ జాతీయ ఆత్మాభిమానంతో గర్వంగా దేశాన్ని ముందుకు తీసుకు పోగల యువతరం రూపొందాలి. మనకన్న పేదది అంటున్న చైనాలాంటి చోట్ల పిల్లలకి ముఖ్యమైన అన్ని ఆవసరాలనీ సమకూర్చి అదుకొనివారిని ముందుకు నడిపించగా లేనిది మనలాంటి దేశం ఎందుకు చేయలేదు. ? మన దేశం అంతకంటే పేదది కాదే. ఇనిజ సంపదకీలోటు లేదు. విజ్ఞాన సముపార్జనాసాకాశాలకి లోటు లేదు. మరి ఎందుచేత మనం ఏదీ సాధించలేక పోయాం.

దీనికి సమాధానం సులభ గానే దొరుకుతుంది. చదువంటే మనకి డిగ్రీ చదువు. ఉద్యోగం అంటే ఆఫీసులోనే పని! డబ్బు ఉండడమే గౌరవం. అధికారం చెలాయించడమే స్తోమత! మన కర్మకాలి మనం తరగబడి తరిమిన ఆంగ్లేయుని అడుగు జాడల్లో నడిస్తే గాని మనం వాగికొలం అనుకోము! అందుకే — మన భావితరాన్ని దేశాభ్యుదయాన్ని ఆకాంక్షించి ఉత్తేజితులైన యువతరంలా కాకుండా — నిర్వీర్యంగా గాడిద బరువుల పుస్తకాల రూపాన పథకాలు, లెక్కలు మొదలైన వాటిని తెలిపి ప్రదర్శన కోసం గుప్పించే చాన్సులు పెంపొందించేదిగానే వుంది గాని, కనీసం దీల్లో నైనా ఒకే పనకడ్ ఇండీఅయిన మార్గం— అవాంఛిత సంతతి పెరగనీయని, మార్గం గాని, పనీ దేశ జనాభాలో నూటికి సంలెజ్ఞ ఇద్దరు పదహారేళ్ళలోపుగా వున్న జనాభాయేనని, వాళ్ళు ఏదో విధంగా దేశపులోభివృద్ధి పథకాలలోకి చొరబడే దారి చూపించేకార్యక్రమాలు రూపొందించవలసిన మహత్తర బాధ్యతగానీ, ఎక్కడా కనబడటం లేదు. అందుచేతనే మూడవ పంచవర్ష ప్రణాళిక రూపొందించేదాకా పిల్లలు శాశ్వతంగా ఆధారభూతులైన సెక్షన్‌గానే చూడడం జరిగింది. ఇప్పటికీ ఈ దృక్పథంలో మార్పు వచ్చినట్లు కనబడదు.

నిజానికి శిశు సంక్షేమం— పనామూలు సంక్షేమ కార్యకలాపాలలో ఒక భాగంగా చూడడం అర్థం లేదు. సంక్షేమ కార్యకలాపాలన్నీ ఆర్థిక సూత్రాల ఆధారంగా రూపొందించబడి పని చేస్తూ వుంటాయి. అంటే ఇది ఒక్క విద్యా విధానానికే పరిమితం కా

విజయవంతమైన 8 వ సంయుక్త వారము!

రోజూ 3 ఆటలు 2—30, 6—15, 9—30

సుదర్శన్ 70 ఎం. ఎం. అజంతా నవీన్ రాఘవమహల్
ఎయిర్‌కూల్డ్, హైదరాబాదు సికిందరాబాద్ వరంగల్ ఖమ్మం
తీరందాజ్ కరీంనగర్ ప్రభాత్ నిజామాబాదు శకుంతల మిర్యాలగూడ

అడ్వాన్సు బుకింగ్ : అన్ని థియేటర్లలోనూ రోజూ ఉ. 11 నుండి 1.00 వరకు & సా. 4 గం. నుండి 6 గం. వరకు హైదరాబాదులో తరగతులకు గలదు.

నేడే చూడండి! నేడే చూడండి!

ముఖ్య గమనిక:— "బసంత్" మరియు "శీష్ మహల్" లో మొదటి వారం రోజులు 4 ఆటలు కలవు. — "బసంత్"లో 11—15, 2—30, 6—15, 9—30
"శీష్‌మహల్"లో 11—00, 2—00, 6—00, 9—00

మిథత థియేటర్‌లలో రోజూ 3 ఆటలు: మీరా — 2.30 6.30, 9.30
అంజలి: 2.15, 6.15, 9.15 — శ్రీదేవి: 2.45 6.45 9.45

దాసరి నారాయణరావు

శ్రీలలితా సినిమాస్ ప్రైవేట్ లిమిటెడ్

కోరికలే గుర్రాలయితే?

నిర్మాత జి. జగదీశ్‌చంద్రప్రసాద్

దర్శకుడు

బసంత్ మీరా శీష్‌మహల్ అంజలి
ఎయిర్‌కూల్డ్, హైదరాబాద్ కైరతాబాదు, ఎయిర్‌కూల్డ్ అమీర్‌పేట సికిందరాబాద్
శ్రీదేవి కాకతీయ అశోక్ కిన్నెరసాని థియేటర్
చిలకలగూడ వరంగల్ నిజామాబాద్ ఖమ్మం

అడ్వాన్సు బుకింగ్:— అన్ని థియేటర్లలోనూ రోజూ ఉ. 11 గం. నుండి మ. 1 వరకు & సా. 4 గం. నుండి 6 గం. వరకు హైదరాబాదులో తరగతులకు కలదు.

గుజరాత్ సేవింగ్స్

వెంకటేశ్వర గ్రూపు సభ్యులు దయచేసి గమనించండి.

ప్రియమైన సభ్యులారా!

78 డిసెంబరుకు మేము 26 డ్రాలు పూర్తి చేసి 79జనవరిలో 27వ డ్రా తీయనున్నాము

79 జనవరి నాటికి మీరు రు. 455 లు చెల్లించవలసియున్నది. అనగా మొదటి నెలకు రు. 25 లు తర్వాతి 20 నెలలా నెలకు రు. 21 వంతున 22వ నెలలో రు. 10 లు చెల్లించవలసియున్నది. మొదటి డ్రా 76 నవంబరులో జరిగినది. 78 అక్టోబరు నాటికి మీరు 455 లు చెల్లించవలసియున్నది. కాని మీరు బకాయిపడి ఉన్నట్లయితే మీ సభ్యత్వ ఖాతాను క్రమబద్ధం చేసుకొనుటకు బకాయిలను ఎన్ని వాయిదాలలోనైనా చెల్లించే సదుపాయము ప్రత్యేకంగా మీకు కల్పిస్తున్నాము. 31 మార్చి 1979 లోగా లేటుఫీజు చేర్చి — చేర్చక చెల్లించి, లక్షలాది రూపాయలను 78 డిసెంబరు నుంచి జరిగే తదుపరి 34 డ్రాలలో గెలుపొందండి.

మొత్తం వంద రు. 455 లు చెల్లించిన వెంటనే మీ పొదుపు డబ్బు మరక్షితంగా మీరు వాడు పొందేందుకు బ్యాంకు గ్యారంటీ సదుపాయము తీసుకొనండి. మరియు మీరు చెల్లించిన మొత్తంలో 70% మ అడ్వాన్సులోనుగా కూడా పొంద వచ్చును. లోను దరఖాస్తులు మా బ్రాంచి ఆఫీసులలో లభించగలవు.

మీరు ఏ బహుమతి గెలువకపోయినప్పటికీ మీ పొదుపు డబ్బుతోబాటు రు. 125లు స్పెషలుబోనసు కలుపుకుని స్కీము ఆఖరున వాడుపొందగలరు. మీ వెనుకటి వాయిదాలు సమీప ఆంధ్రాబ్యాంకు లిమిటెడ్ బ్రాంచిలో గాని లేక గుజరాత్ సేవింగ్స్ బ్రాంచిలోగాని, యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిలోగాని చెల్లించండి. మీకు అధికార పూర్వకమైన రసీదు యిస్తారు. లేదా మనిఆర్డరు ఇండియన్ పోస్టల్ ఆర్డరు లేదా ఏదేని బ్యాంకు డ్రాఫ్టు ద్వారా చెల్లించవచ్చును.

గుజరాత్ సేవింగ్స్

H. O. 518, కల్బాదేవి రోడ్, బొంబాయి—400 002
రీజినల్ ఆఫీసు: 5.1.753, బ్యాంక్‌వీధి, కోఠి, మ్యూజియం హోటల్ ఎదుట, హైదరాబాద్-1, (ఏ. పి.) ఫోన్: 57406.
పోస్ట్: 310605, 310533

మా "భూదేవి" గ్రూపులో నేడే చేరండి.
* మొదటి డ్రా సికిందరాబాద్‌లో, * 2వ డ్రా కటక్‌లో.

రక్షణ స్థావరాల్లో సౌరశక్తి వినియోగం

ఆగ్రస్థావరాలలోవుండే జవాను స్థాని కాధికారుల నిత్యావసరాలకు సౌరశక్తిని వినియోగించడం జరుగుతోంది.

ఏడువేల అడుగుల ఎత్తునగల ఒక స్థావరాన్ని ఇటీవల పత్రికా విలేకరులు సందర్శించారు. అక్కడ ఆహారాన్ని సౌరశక్తితో వెచ్చబేయడం కనిపించింది.

రక్షణ పరిశోధనాశాలవారు ఈ పరికరాన్ని రూపొందించారు. అల్యూమినంరేకుతో తయారు చేసిన ఈ సాధనాన్ని మంచినీటి కోసం మంచును కరగించడానికి కూడా ఉపయోగిస్తున్నారు. కొండల మీద నీరు దొరకదు. ఆందువల మంచును కరగించి మంచి నీటిని తయారు చేసుకోవలసి వస్తుంది.

ఈ ప్రయోగం జయప్రదమైనదని, సౌరశక్తి వినియోగానికి సంబంధించి ప్రయోగశాలలో మరికొన్ని ప్రయోగాలు కూడా జరుగుతున్నాయని రక్షణశాఖ అధికారులు తెలియ జేశారు.

జవాను సామాను తీసుకు వెళ్ళడానికి ఉపయోగించే కిట్‌బాగ్ స్థానంలో కొత్తరకం నైలాన్ సంచీని రూపొందించడం జరిగిందని దీనిని కూడా ప్రయోగశాలలో రెంతిళ్ళుగా పరిశీలిస్తున్నారని అధికారులు తెలియజేశారు.

ఈ సంచీని త్వరలో ఉపయోగంలో పెటడం జరుగుతుందని, ఇందులో ఎక్కువ జాగా వుండటమేగాక తేలికగా కూడా వుంటుందని అధికారులు తెలియజేశారు.

తాత్కాలిక ఉద్యోగుల ప్రత్యేక పరీక్షలు వాయిదా

హైదరాబాద్, జనవరి 15:

రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ శాఖలలో పని చేస్తున్న తాత్కాలిక ఉద్యోగులకు 1979 జనవరి 28 న జరగవలసి వున్న (గ్రూప్—4) ప్రత్యేక పరీక్షలు వాయిదా వేసినట్ట రాష్ట్ర పబ్లిక్‌సర్వీసు కమిషన్ కార్యదర్శి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పరీక్ష నిర్వహించే తేదీల తర్వాత తెలియ జేస్తారు.

ఎర్రచందనం పట్టివేత

తిరుపతి, జనవరి 15:

తిరుపతి ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీ పి. రాజగోపాల్ మదనపలె నుండి తిరుపతికి వెళ్తున్న కారును సోదాచేసి 91 కిలోల ఎర్రచందనం దొక్కలను స్వాధీన పరుచుకున్నారు. కారును కూడా స్వాధీనం చేసుకొన్నారు. కారులోవున్న రహమత్ ఆలీఖాన్, సయ్యద్ మురాద్ వలీ, బషీర్‌సాహెబ్‌ను తిరుపతి జ్యుడిషియల్ సెకండ్ కాస్ మెజిస్ట్రేటు ముందు హాజరు పరచారు. జ్యుడిషియల్ కస్టడీలో వుంచారు. స్వ. వి



బందరు తాలూకా కామూరు పెదపట్నం సమీపాన ఉప్పుటేరులో పట్టుబడిన 10 వ్వర అడుగుల మొసలి

ఎఫ్.సి.ఐ. ధాన్యం కొనుగోలు కేంద్రాలపై నిఘాసంఘాలు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

విజయవాడ, జనవరి 15: కృష్ణాజిల్లాలోని ఎఫ్. సి. ఐ. కేంద్రాలలో ఇంతవరకు 20621 టన్నుల ధాన్యం కొనుగోలు చేయబడిందని ధాన్యం అంగుపోయే వరకు ఈ కేంద్రాలు పని చేస్తాయని, లక్ష్యం అనే విషయం లేకుండా కొనుగోళ్లు కొనసాగుతాయని కలెక్టరు శ్రీ ఎ. వి. ఎస్. రెడ్డి, విస్సన్నపేట వెళ్లడించారు.

విలేఖరులతో మాట్లాడుతూ, శిరనవరం పెన్డ 120 టన్నులు కొనుగోలు చేసిందని ఆయన చెప్పారు. అన్ని చోట్ల కంటే గుడివాడ కేంద్రం అతి ఎక్కువగా అంటే 7 వేల టన్నులు, గన్నవరం 4200 టన్నులు విజయవాడ 2200 టన్నులు, కైకలూరు 17 వందల టన్నులు కొనుగోలు చేశాయని ఆయన తెలిపారు.

తాలూకా స్థాయిల్లోను జిల్లా స్థాయిలోను విధా సంఘాలను ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. తాలూకా స్థాయిలో తహసిల్దారు కోఆర్డినేటర్‌గా, బి. డి. ఓ. సభ్యునిగా, అసిస్టెంట్ అగ్రికల్చరల్ ఆఫీసరు పాంకేతిక సలహాదారుగా వ్యవహరిస్తారని వారం వారం శనివారం నాడు జరిగే సమీక్ష సమావేశాల్లో తాలూకాలోని ఈనవ సభ్యులు కూడా అభిప్రాయం వెలిబుచ్చబడుతుంటారని ఆయన చెప్పారు. తహసిల్దారు, బి. డి. వొ లు రోజూ ఒకసారి ఆయా కేంద్రాలను సందర్శిస్తారని ఆయన అన్నారు.

జిల్లా స్థాయి సంఘంలో జిల్లా కలెక్టరు అధ్యక్షుడుగా పోలీసు సూపరింటెండెంట్ ఎస్. పి. ఐ. మేనేజరు సభ్యులుగా ఉంటారని కలెక్టరు చెప్పారు.

బందరు సమీపాన పెద్ద మొసలి పట్టివేత

బందరు సమీపాన కామూరు పెదపట్టణం గ్రామాల మధ్యలో ఒకచోట 10 వ్వర అడుగుల పొడవుగల పెద్ద మొసలిని గ్రామస్థులు సరువారం నాడు పట్టుకొన్నారని కలెక్టరు వెల్లడించారు.

గత రెండు మాసాలుగా ఆ ప్రాంతంలో దాని కదలికలు వెలుగులోకి వచ్చాయని, 5—6 మంది దానివల్ల గాయపడ్డారని, అది ఏ రకం జంతువో మొదట తెలియరాలదని, చివరకు మొన్న గ్రామస్థుల వలలు వేసి దానిని పట్టుకొని కలెక్టరు కార్యాలయానికి తీసుకొనివచ్చారని ఆయన తెలిపారు.

హైదరాబాద్‌లోని నెహ్రూ జాలాజికల్ పార్కుకు దానిని విన్న పంపేస్తున్నట్లు ఆయన చెప్పారు.

బహుశా ఏ ఉప్పెనలోనో ఆ మొసలి సముద్రతీరమైన ఆ గ్రామానికి వచ్చి పడి ఉంటుందని భావింపబడుతోంది.

మా బందరు విలేఖరి ఇలా తెలియజేస్తున్నారు:

10 వ్వర అడుగుల పొడుగు, 4 వ్వర అటుగుల లావు ఉన్న ఒక మొసలి బందరు తాలూకా పెదపట్నం, కామూరు సమీపంలోని ఉప్పుటేరులో మత్స్య పరిశ్రామికులు వినియ ఒక వలలో నిన్న పడ్డది. 50 మంది మత్స్య పరిశ్రామికులు అతి కష్టంమీద దానిని బయటకు తీశారు. ఆర్. డి. ఓ. శ్రీ ఎ. వి. ఎస్. రమణరావు, కలెక్టరు పి. ఎ. శ్రీ జి. వి. కృష్ణమూర్తి తగిన బలగంతో వెళ్లి, నిన్న మధ్యాహ్నం ఇక్కడకు తీసుకొనివచ్చారు. వందలాది మంది ప్రజలు దానిని చూచేందుకు రావడంతో రద్దీ పెరిగి నందున అందరు చూచేందుకు వీలుగా దాన్ని స్కౌట్ క్యాంప్ ఆవరణలోని స్విమింగ్‌పూల్‌కి ఈ సాయంత్రం తరలించారు. దానిని రేపు హైదరాబాదుకు తరలించగలరని తెలిసింది.

ఈమొసలి నాతవడి అనేకమంది గాయపడ్డారని, కొందరు ఆసుపత్రిలో చేరి చికిత్స చేయించుకొన్న విషయం ఆంధ్రపత్రిక పాటకులకు విదితమే.

తరాజీకి గౌరవపట్టా

హైదరాబాద్, జనవరి 15:

భారత్ — అరబ్ దేశాల సంబంధాలు సరింతగా బలపడ గలవన్న ఆశాభావాన్ని అంతర్జాతీయ న్యాయస్థానం న్యాయమూర్తి సౌవాల్ దినే తరాజీ శుక్రవారం ఇక్కడ వెల్లడించారు. ఉస్మానియా విశ్వ విద్యాలయం ప్రత్యేక స్నాతకోత్సవంలో డాక్టర్ ఆఫ్ లాస్ గౌరవ పట్టా ప్రదానంచేసి తమను సన్మానించిన సందర్భంగా ప్రసంగిస్తూ ఆయన ఈ ఆశాభావం ప్రకటించారు. ఈస్నాతకోత్సవానికి గవర్నరు శ్రీ కె. సి. అబ్రహాం అధ్యక్షత వహించారు.

అరబ్బులతో భారత్‌కు గల సన్నిహిత సంబంధాలను గురించి శ్రీ తరాజీ మాట్లాడారు. అదినుంచి ఉభయుల మధ్య ఈ సన్నిహిత సంబంధాలు ఉంటూనే ఉన్నాయని అన్నారు. కొరియా, ఇండోచైనాలలో యుద్ధ విరమణను, నిరాయుధీకరణ, అణ్వస్త్ర వ్యాప్తి నిరోధాల కొసం ఐక్యరాజ్య సమితిలో భారత్ నిర్వహించిన పాత్రను ఆయన ప్రస్తుతించారు.

వివిధ దేశాలమధ్య తగాదాల పరిష్కారానికి, శాంతిపరిరక్షణకు భారత్ ఎంతో సేవచేస్తుందని ఆయన అన్నారు. తమకు ఇలా గౌరవపట్టా ఇచ్చి గౌరవించడం తమనే కాక, తమ దేశాన్నికూడా గౌరవించినటు భావిస్తామన్నారు,

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ తరాజీ అంతర్జాతీయ న్యాయస్థానం ద్వారా చేస్తున్న సేవలను ప్రస్తుతించారు.

రాజంపేటలో వ్యవసాయ శిక్షణశిబిరం ఏర్పాటు

రాజంపేట, జనవరి 15:—

నేటి పరిస్థితులలో కోళ్ళ పెంపక కేంద్రములు ఎంతో సహాయకారి కాగలదని, వాటి వల్ల ఎక్కువ ఆదాయము కూడ రాగలదని వివరిస్తూ ఇందుకు కావలసిన శిక్షణను తాము ఇవ్వగలమని, ఇటీవల బాలికోన్నత పాఠశాలలో జరిగిన సభలో జాయింట్ డైరెక్టరు శ్రీ రాజశేఖరరెడ్డి వివరించారు. తొలుత వ్యవసాయ శిక్షణ కేంద్రమునకు జాయింట్ డైరెక్టరు శ్రీ రాజశేఖరరెడ్డి ప్రారంభోత్సవము చేశారు.

శ్రీ హనుమంతరెడ్డి ప్రసంగిస్తూ పశువుల పెంపకముపై చూపుతున్న అశ్రద్ధపట్ల అసంతృప్తి వెల్లడించారు. సభలో శ్రీయుతులు జనార్దనసింగ్, వెంకటాచలపతి శ్రీమతి రావు ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ ఆంజనేయులు నాయుడు వందన సమర్పణ గావించారు.

శివపంచాక్షరి జపయజ్ఞం

కడపజిల్లా అనిమెల గ్రామంలో శ్రీ సంగమేశ్వర క్షేత్రంలో శైకుంట ఏకాదశి పుణ్యదిన సందర్భముగా శ్రీ ఎ. వి. నారపరెడ్డి అధ్యక్షతన శివ పంచాక్షరీ జప యజ్ఞం జరిగినది. వేలాది భక్తులు పాల్గొన్నారు. పూజా హారతులతో యజ్ఞము సమాప్తమైనది.

కొండపల్లి కొండలపై టి. వి. రిలే కేంద్రం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జనవరి 15: కొండపల్లి కొండలపై టి. వి. రిలే కేంద్రం ఏర్పాటు కావచ్చునని కలెక్టరు శ్రీ ఎ. వి. ఎస్. రెడ్డి నిన్నఇక్కడ సూచనప్రాయంగా వెల్లడించారు.

విలేఖరులతో మాట్లాడుతూ, టి. వి. కేంద్రం డైరెక్టరు శ్రీ పండూరి విఠల్, ఇంజనీరు, తాము ఇటీవల ఇంద్రకీలాద్రి, మొగల్‌రాజపురం, కొండపల్లి ప్రాంతాలను సందర్శించామని, ఇంద్రకీలాద్రి 900 అడుగుల ఎత్తు, మొగల్‌రాజపురం కొండ 900, అడుగుల ఎత్తు ఉన్నాయని, కొండపల్లి కొండ 14 వందల అడుగులు, టవర్ ఎత్తు 2 వేల అడుగులు ఉండగలవని, అందువల్ల కొండపల్లినే తమ బృందం ఎంపిక చేసిందని కలెక్టరు వివరించారు.

నెల్లూరునుంచి రాజమండ్రివరకు ఉన్న ప్రాంతాల ప్రజలకు దీనివల్ల ప్రయోజనం కూడా గలదని ఆయన అన్నారు.

ఆంధ్రచిత్ర వారపత్రిక

26 — 1 — 79 సంచిక

* కథలు, కనకాభిషేకము ఏది ముఖ్యం
* సీరియల్స్: గవర్నెస్ కరుణ

కొత్త సీరియల్ ప్రారంభం: జీవిత మాధుర్యం

ముఖచిత్రం: లత

బొమ్మల మహాభారతం, గవాస్కర్ ప్రతిభ, హుషీష్ చతుష్టయం దుస్సాహసం, ధర్మపథం, పరిశోధనలు.

ఇందిరకు సమైక్య పార్టీ అధ్యక్ష పదవి: స్పష్టీకరణ

బొంబాయి, జనవరి 15:

సమైక్యమైన పార్టీ అధ్యక్షురాలుగా శ్రీమతి ఇందిరా గాంధీని అంగీకరించని పక్షాన ఉభయ కాంగ్రెసుల ఐక్యత అన్న ప్రశ్నే ఉండదని లోక్‌దళ్ ప్రతిపక్ష నాయకుడు శ్రీ సి. ఎం. సి ఫెన్ చెప్పారు.

అధ్యక్షపదవి సమైక్యమైన పార్టీలు, వాటి కర్తవ్యంపై ఉద్దేశ్యాల గుర్తింపు రాజకీయ శక్తుల ఐక్యతకు ప్రాతిపదికలని ఆయన ఇక్కడొక పత్రికా సమావేశంలో తెలిపారు. శ్రీ స్వరన్‌సింగ్ నాయకత్వంలోని అనేక మంది సమైక్య కాంగ్రెసు నాయకురాలిగా శ్రీమతి గాంధి ఉండటానికి మాత్రమే అంగీకరించడం లేదు కాని, జనతా పార్టీపై అధిక్యం చెలాయిస్తున్న ఆర్. ఎస్. ఎస్., జనసంఘ్‌లోని మితవాద అభ్యుదయ నిరోధిక శక్తులతో పోరాడాలన్న కాంగ్రెసు (ఐ) ఆదర్శంతో వారు ఏకీభవిస్తున్నట్లు శ్రీ సీ ఫెన్ వివరించారు.

సమైక్య కాంగ్రెసు నాయకురాలిగా శ్రీమతి గాంధి వ్యవహరించటానికి శ్రీ స్వరన్ సింగ్ అంగీకరిస్తారా అన్న ప్రశ్నకు శ్రీ సీ ఫెన్ జవాబు ఇవ్వలేదు.

ఇరాన్ చక్రవర్తి విదేశీపయనం

బక్తియార్ ప్రకటన

న్యూయార్క్, జనవరి 15:

వచ్చే గురువారంలోగా చక్రవర్తి దేశం విడిచి వెళ్తారని, ఆయన స్థానంలో ఒక రాజ ప్రతినిధి మండలి నిర్వహిస్తుందని నూతన ప్రధాని బక్తియార్ ప్రకటించారు. చక్రవర్తి లేని తరుణంలో ఈ మండలి ఆయన అధికార బాధ్యతలు నిర్వహిస్తుందని శ్రీ బక్తియార్ ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు.

రాజ ప్రతినిధి మండలిలో సభ్యుల పేరు అధికారికంగా వెల్లడి కాలేదు గాని, ప్రధాని, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, రాజ న్యాయస్థానం మంత్రి, సైనిక దళాధిపతి ఇందులో సభ్యులని తెలుస్తున్నది.

ఇరాన్‌లో అత్యధిక ప్రజలు తమను బలపరుస్తున్నారని, షా దేశం విడిచి వెళ్ళినప్పుడు మత నాయకుడు శ్రీ అయతుల్లా, ఇతర నాయకుల నుంచి ప్రతిఘటన వస్తుందని శ్రీ బక్తియార్ అన్నారు.

మీ జీర్ణకోశము అనారోగ్యమునకు మూలస్థానము



అతిశీఘ్ర ఫలితములపై బాగా పనిచేస్తుందని ఋజువైన ఆయుర్వేద ఔషధం

కంపెనీ ZANDU బొంబాయి

3 BROTHERS TL

పెండ్లి ముందు, పెండ్లి తర్వాత సంప్రదించండి

డా॥ థాయ్ హోమియోపతి క్లినిక్ 29 సంవత్సరాల అనుభవంతో లండియా ప్రఖ్యాత గాంచిన సెక్స్, స్పెషలిస్ట్, బర్త్ బలహీనతలు స్త్రీ, పురుషుల దీర్ఘకాలిక జబ్బులకు సమర్థవంతమైన చికిత్స చేయబడును. పరాజ బలహీనతను ఎలక్ట్రిక్ మిషన్‌ల ద్వారా కూడా నయం చేయబడును.

సంప్రదించు వేళలు:
ఉ. 8 నుండి 1 గం. & సా. 4 నుండి 9.30

థాయ్ మెడికల్ హాల్
మనోహర్ టాకీస్ సమీపం, 1వ అంతస్తు
సెయింట్ మేరీస్ రోడ్,
సికిందరాబాద్. ఫోన్: 76795
Estd: 1950

కర్ణాటక రాష్ట్ర లాటరీ

సిందనూరు నుండి తేదీ 10-1-79

		OF	OG	OH
FIRST PRIZE	Rs. 1,00,000	1568586	1052015	1119404
Sold at:		(Ahmedabad)	(Mandya)	(Bangalore)
SECOND PRIZE	Rs. 10,000	1535171	1560335	1460895
THIRD PRIZE	Rs. 5,000	1069630	1189460	1405494
		1133763	1373863	1427509
		1200748	1412298	1466709
		1398983	1560602	1514625
FOURTH PRIZE	Rs. 1,000	1139919	1052264	1083806
		1183913	1097277	1139082
		1220523	1152985	1250272
		1315063	1154451	1253634
		1365426	1270682	1288280
		1421046	1284698	1301506
		1478548	1289747	1442099
		1502842	1316504	1477197
		1507718	1363703	1563543
		1563328	1452894	1582136

Tickets ending with the following digits:-

FIFTH PRIZE (90 prizes)	Rs.	100	00439	08496	57916
			01392	13797	63214
			31348	32045	67341
			40475	57752	91808
			85531	91398	95517
SIXTH PRIZE (720 prizes)	Rs.	50	0173	1954	0056
			0889	3602	1026
			1764	6285	2682
			7477	9707	6795
SEVENTH PRIZE (3,600 prizes)	Rs.	10	085	301	075
			155	914	833
EIGHTH PRIZE (36,000 prizes)	Rs.	5	69	12	36
			81	19	56

P. M. BHAT,
Director, Karnataka State Lottery, Bangalore.

బహుమతి పొందిన టిక్కెట్లను 17-1-79 నుండి కొత్తగా మార్చుకోవచ్చును.

శిరుగుప్ప డ్రా 10-2-79

3 ప్రథమ బహుమతులు రూ. 1,00,000

KSL-111-Tel.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజావనుల రహదారులు మరియు భవనముల శాఖ

చివరి టెండరు నోటీసు నెం. 66/78-79 తేది 18-12-78

[illegible] పనులకు లమ్‌సమ్ కాంట్రాక్టు పద్ధతిపై మూపరింటెండింగ్ ఇంజనీరు, భవన నిర్మాణాలు, విశాఖపట్నం వారిచే సీలు చేసిన టెండర్లు

చరణ్‌కు హోం, రాజ్‌కి ఆరోగ్యశాఖ తిరిగి యివ్వాలని లిమాయే సూచన

కాంతిపై దర్యాప్తు: బూటాసింగ్ వైఖరి

న్యూఢిల్లీ, జనవరి 15

ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ తన కుమారుడు శ్రీ కాంతిదేశాయ్‌పై వచ్చిన ఆరోపణల దర్యాప్తుకు నియమించిన మంత్రుల బృందానికి స్వేచ్ఛకంగాగల దర్యాప్తు జరిపే హక్కు కాని అధికారంకాని లేదని అఖిల భారతకాంగ్రెస్ (ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ సర్దార్ బూటా సింగ్ తెల్పారు.

ఈ బృందాన్ని నియమించడం కేవలం కంతి తుడుపు మాత్రమేనని, ఈ విషయంలో ప్రభుత్వం ఆమోదించిన తీర్మానాన్ని అపహాస్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. శ్రీ మురార్జీదేశాయ్ చేత్రికింద పని చేసే మంత్రులు ఒకవేళ కాంతిదేశాయ్‌కి వ్యతిరేకంగా తీర్పు చెప్పాలనుకున్నా ఎలా చెప్పగలుగుతారని ఆయన తన ప్రకటనలో ప్రశ్నించారు.

పూనె, జనవరి 15:

చౌదరి చరణ్‌సింగ్‌కు హోమ్‌శాఖ, శ్రీ రాజనారాయణ్‌కు ఆరోగ్యశాఖ మంత్రి పదవులిచ్చి జనతాపార్టీలో ఏర్పడిన చీలికను తొలగించవలసిందిగా ప్రధానమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్‌కి పార్లమెంటు సభ్యుడు శ్రీ మధు లిమాయే విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని ప్రతిష్టకు సంబంధించిన వ్యవహారంగా పరిగణించవద్దని కూడా ప్రధానికి ఆయన తెలిపారు.

ఏకాభిప్రాయంగల రాజకీయ వర్గాలు సమీకరణ జరగాలని శ్రీ లిమాయే సూచించారు. గత మూడు నెలలో జరిగిన ఉపఎన్నికలను పరిశీలిస్తే ఉత్తరాది రాష్ట్రాలలో జనతా పార్టీ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లలో ఇందిరా కాంగ్రెసు పక్షాన మద్దతునిచ్చిన తెలుస్తుందని, ఈవిధమైన రాజకీయ విభజన దేశానికి అంత క్షేమం కాదని ఆయన హెచ్చరించారు.

దక్షిణాది, ఉత్తరాది మధ్య హిందీ, హిందీ యేతర రాష్ట్రాల మధ్య అనేక మత సాంఘిక వర్గాల మధ్య మంచి సదవగాహన ఏర్పాటు చేయవలసిన అవశ్యకత ఎంతైనా ఉందని ఆయన అన్నారు.

శ్రీమతి ఇందిరా గాంధి ఎన్నికల నిధికి చట్ట విరుద్ధంగా రు. 110 కోట్లు విరాళమిచ్చిన పెట్టుబడిదారులపై విచారణ జరిపించాలని శ్రీ లిమాయే డిమాండ్ చేశారు. ఎన్. వి. గాడ్గిల్ స్మారకోపన్యాసమిస్తున్న సందర్భంగా శ్రీ లిమాయే పై విషయాలు మాట్లాడారు.

గోడ్రెజ్ పైదాడి: ముద్దాయిలకు జామీను తిరస్కృతి

బొంబాయి, జనవరి 15:

ప్రముఖ పారిశ్రామిక వేత్త శ్రీ ఎన్.పి. గోడ్రెజ్, ఆయన అత్తగారు, కోడలి నిహత్య చేయడానికి కుట్ర పన్నారన్న ఆరోపణపై అరెస్టు చేయబడిన డాక్టర్ దస్తూర్ జమత్, మరో ముగ్గురు జామీనుకోసం పెట్టుకున్న దరఖాస్తును అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేటు శ్రీ ఎన్. వి. జోషి త్రోసిపుచ్చారు.

ముద్దాయిలను 25వ తేదీవరకు పోలీసు నిర్బంధంలో ఉంచాలని ఉత్తరువు చేయబడింది.

రూపాయివిలువ 20 పైసలు

న్యూఢిల్లీ, జనవరి 15 :

లోకు ధరల సూచిలో లెక్క కడితే 1947 లోని రూపాయి విలువ 1977 లో ఇరవై పైసలకు తగ్గినట్లు జేశానికి స్వాతంత్ర్యం వచ్చాక ధరల తీరుపై జరుపగడిన పరిశోధన తెలియజేస్తున్నది.

సామాన్యంగా సరుకుల ధరలు 5.2 రెట్లు పెరిగాయి. ఆహార వస్తువుల ధరలు 5.1 రెట్లు, ఖనిజాల ధరలు 19.2 రెట్లు ఉత్పత్తి చేయబడిన వస్తువుల ధరలు 4.8 రెట్లు పెరిగాయి.

ఇవన్నీ ఆర్థిక, శాస్త్రజ్ఞానికి పరిశోధనా సంస్థవారు ఈ పరిశోధన జరిపారు. సాధారణ లోకు ధరలు 1947—48 నుండి 1977—78 వరకు కల యావత్తువ్యవధిలో కన్నా ఏడాదికి 5.7 శాతం చొప్పున పెరిగాయి. గడచిన దశాబ్దంలో ఇంతకన్నా ఎక్కువగా 7.6 శాతం పెరిగాయి. ఆహార వస్తువుల ధరల పెరుగుదల (1947—48 నుండి 1977—78 వరకు) 5.6 శాతం (గడచిన దశాబ్దంలో) 7 శాతం ఉన్నది. అదే విధంగా ఇంధనం, విద్యుత్, లూబ్రికంట్ల ధరలు 6.2 శాతం, 9.9 శాతం పెరిగాయి. ఉత్పత్తి చేయబడిన వస్తువుల ధరలు 5.4 శాతం, 7.2 శాతం పెరిగాయి.

బ్యాంకు సిబ్బంది ఉద్యమం ఫలితంగా

ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో చిక్కుకునే ప్రమాదం

న్యూఢిల్లీ, జనవరి 15:

దేశమంతటా కీయరింగ్ హౌస్‌లతో కొన్ని కోట రూపాయల మేరకు చెక్కులు, బిల్లులు మొదలయినవి 'కీయర్' కాకుండా పడివున్నందున వాణిజ్య పారిశ్రామిక కార్యకలాపాలకు తీవ్ర విఘాతం కలుగుతున్నది.

బ్యాంకు సిబ్బంది సాగిస్తున్న సహాయ నిరాకరణ ఉద్యమ ఫలితంగా ఎన్నడూ ఎరుగని పరిస్థితి ఏర్పడుతున్నది. ఈ ఉద్యమం మూలంగా ఆర్థిక వ్యవస్థ దాదాపు సంక్షోభాన్నే ఎదుర్కోవలసి రావచ్చునని తెలుస్తున్నది.

రాష్ట్రాల వారీ సర్వే జటి చూడగా వాణిజ్యమండలులునహా విభిన్న జీవనరంగాలకు చెందిన వారంతా బ్యాంకింగ్ వ్యవస్థను తిరిగి మామూలుగా పనిచేయించడానికి కేంద్రం సత్వర చర్యలు తీసుకోవలసి వుంటుందని నొక్కి చెపుతున్నట్లు విశదమవుతోంది.

బాంకు సిబ్బంది వైఖరిని సమాజంలో వివిధ వర్గాల ప్రజలు నిరసిస్తున్నారు. వాణిజ్య వేత్తలు, మధ్యమతరగతులు సాధారణ ప్రజలు ఇలా నిరసించే వారితోవున్నారు. అసలు ధరలను తగ్గించాలని, ఆర్థిక వ్యవస్థ దోషాలకు తమను నిందించరాదని బాంకు సిబ్బంది సంఘాలు వాణిజ్య వర్గాలను కోరుతున్నాయి.

కీయరింగు హౌస్‌లు పనిచేయనందున ఢిల్లీ, బొంబాయి, లక్నో, పాట్నా వంటి నగరాలలో బాంకుల నుంచి పెద్దమొత్తాలను తీసివేసుకుంటున్నట్లు, వార్తలందాయి. మద్రాసులో భారీ మొత్తాలు తీసేసుకున్నారు. కలకత్తా జటిల పరిస్థితి నెదుర్కొనేందుకు సన్నద్ధమవుతున్నది. జాతీయం చేయబడిన పెద్ద బాంకులు భారీ వ్యాపార సంస్థలకు ఓవర్ డ్రాఫ్ లు అనుమతిస్తున్నారు చిన్న మధ్యతరహా వాణిజ్య పారిశ్రామిక సంస్థలు చాలా దెబ్బతింటున్నట్లు సర్వేలో తేలింది.

హర్యానా, పంజాబ్, చండీగడ్‌లలో పెక్కు సంస్థల యజమానులు తమసిబ్బందికి జీతాలు చెల్లించలేక పోయారు. ఆహార ధాన్యాల మార్కెట్‌లో పరిస్థితి విషమంగా తయారయింది. ప్రయివేటు వర్తకులు ప్రభుత్వ ఏజన్సీలు కూడా రైతులకు సొమ్ము చెల్లించలేక పోతున్నాయి. లక్నో, కాన్పూరు మున్నగు చోట మామూలుకంటె 50 శాతం అదనంగా సొమ్ము తీసేసుకుంటున్నారు. బొంబాయిలో గత ఏడురోజులుగా చాలా పెద్ద మొత్తాలు బ్యాంకుల నుంచి బయటకు వెళి పోతున్నాయి. దుకాణాలు ఎసాలిష్‌మెంటు జీతాలు బిలులు లొక్కరూపేణా చెల్లిస్తున్నాయి. అహమదాబాదులో జవుళి మిలు లకు ఓవర్ డ్రాఫులు అనుమతించారు.

చెల్లింపు చిక్కులు మూలంగా వాణిజ్య కార్యకలాపాలు ఇంచుమించు స్తంభించిపోయాయి. ఇతర కేంద్రాల నుంచి సరుకుల రవాణా నగానికి తగ్గిపోయింది. కొచిన్‌లో తేయాకు వేలం నిరవధికంగా వాయిదా పడింది. కర్ణాటకలో లొక్కపు లావాదేవీలకు నిలువ పెరిగింది. బాంకు సిబ్బంది ఉద్యమం కొనసాగే వక్షంలో బాంకులకు సేవ నరీ బట్వాడా నిలిపి వేయవలసివస్తుందని లారీ యజమానుల సంఘం హెచ్చరించింది.

జయపూరులో రు. 50 కోట్ల విలువ మేరకు చెక్కులు నిలిచిపోయి ఉన్నాయి.

ఆంధ్రా సుగర్స్‌కు బి. హెచ్. యి. ఎల్. జనరేటర్

హైదరాబాద్, జనవరి 15 :

హైదరాబాద్‌లోని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ తణుకులోని ఆంధ్రా సుగర్స్ వారికి సరఫరా చేసిన టర్బో జనరేటర్ సెట్‌ను ఈనెల 30 వ తేదీన ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా అక్కడ ఒక ఉత్సవం కూడా ఏర్పాటు చేస్తున్నారు.

తెలుగు వార్తా వారపత్రిక

గీటురాయి

వారపత్రిక

సాలు చందా — రు. 20—00
6 మాసాలు — రు. 11—00
3 మాసాలు — రు. 6—00
విడి ప్రతి — రు. 0—50 పైసలు

పురానీ హవేలీ, హైదరాబాద్-500 002.

ఋణం

వ్యాపారాభివృద్ధికోసం, ఆకర్షణీయమైనషరతులపై భవనములు, వ్యాపారము, షాపులు, భూములు, ధియేటర్లు, లిమిటెడ్‌కంపెనీలు పరిశ్రమలు మొదలైనవారి హామీపై రు. 20,000లవరకు ఆర్థిక సహాయం లభించును. వ్రాయండి లేదా సంప్రదించండి.

Supreme corporation (Bankers)
F 15, Everest, 7th Floor, Near Famous Cine Loboratary, Tardeo Road, BOMBAY-400034. Phone: 395126.

సంక్రాంతి లక్ష్మీ మీ ఇంట రూపాయలు వెదజల్లాలి!
వాణీ వీవింగ్ సెంట్రల్ కోపరేటివ్ సొసైటీ
మొదటి బహుమతి 200,000
ద్వితీయ బహుమతి 100,000
ఇంకా నిత్య లక్షలు!
లక్షలు గెలవండి! జనప్రియ గ్రూపులో సభ్యులుగా చేరండి!!
తొలి వాయిదా 25 తరువాత 4 వాయిదాలు నెలకి 21 రూపాయలు అందోళ్లాంటి పైచీరలు బిగువుతో పొందండి
అఖిలాంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ నెల్గవతరగతి ఉద్యోగుల భవన నిర్మాణ సహకార్థం నిర్వహింపబడుతున్న మా జనప్రియ గ్రూప్‌లో ప్రతి ఒక్కరూ వెంటనే సభ్యులు కండి! త్వరలో డ్రా!
RADHIKA గీతా.

ఇద్దరు మహానటుల మధ్య సంఘర్షణ!
మంచికీ చెడుకీ మధ్య సంఘర్షణ! దేశభక్తునికీ... విద్రోహికీ మధ్య సంఘర్షణ! గెలుపెవరిది? చూడండి!
యస్.వి.యస్. ఫిలిం
మూడు పువ్వులు ఆరు కాయలు
సినిమాస్కోప్ కలర్
హలీవుడ్ స్థాయిలో అందరినీ ఆనందింప చేస్తున్న చిత్రం!
నిర్మాత: విజయచందర్ దర్శకత్వం: ఎ. భీమ్‌సింగ్

కాపరిని చంపినప్పుడు గొర్రెలు చెదరిపోతాయి, యోధా! స్వీకరించడానికి పెట్టే ముద్దు, అప్పగించడానికి పెడుతున్నావా?
చూడండి!
రాధాచిత్ర
కరుణామయుడు
తారకరామ
కలర్
నిర్మాత: విజయచందర్ దర్శకత్వం: ఎ. భీమ్‌సింగ్
THARAKARAMA

ఆనాడు.... నా పసుపు కుంకుమలు మట్టిపాలు చేశా... ఈనాడు... నీ కూతురికి పసుపు కుంకుమల కోసం నా కొడుకు కావాలని వచ్చావా?
హృదయాలను కదలిస్తున్న పదునైన మాటలు!
చూడండి!
దిరామబాబాయుడు, నుందు వెంకటేష్, ఎంటర్‌ప్రైజెస్
ఎంకి-నాయుడుబావ
స్టార్ కలర్
నిర్మాత: డి. వెంకటేష్

సంక్రాంతి శుభాకాంక్షలతో
శ్రీ సత్యం ఎంటర్‌ప్రైజెస్
ఫిబ్రవరి విడుదల!
కదిలే యుద్ధ
మహాభారతం
DIMPLE
స్టోప్ & కలర్
దర్శకత్వం: హనుమాన్ ప్రసాద్ నిర్మాత: జి. సత్యనారాయణ సంగీతం: సత్యం రచన: పరుచూరి కెమెరా: గోరీ పాటలు: శ్రీశ్రీ, వీటూరి, జి.ఆర్.బి, కొంపెల్ల, జి.వరం ఎడిటింగ్: కాయుని మహేశ్వరరావు నృత్యం: బి. తులసి
కృష్ణా జిల్లా: బి. సోమేశ్వరరావు (జగపతి ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్) * పశ్చిమ గోదావరి జిల్లా: రాధికా ఎంటర్‌ప్రైజెస్, ఏలూరు * నెల్లూరు జిల్లా: శ్రీ సత్యసాయి ఫిలిమ్స్, కావలి * చిత్తూరు జిల్లా: V. M. C. ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్, తిరుపతి * కర్ణాటక: ప్రసాద్ మూవీస్, బెంగుళూరు * తమిళనాడు: అన్నపూర్ణా ఎంటర్‌ప్రైజెస్, మద్రాసు * ఒరిస్సా: మహాలక్ష్మి ఫిలిమ్స్, బరంపురం
శ్రీ సత్యా ఫిలిమ్స్